ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 01, మే 2023 16 పేజీలు










16లో...

## నూతన సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన మంత్రి పువ్వాడ



## గాలిమోటార్‌లో వచ్చి...

# గాలి మాటలు చెప్పారు



2లో...

బోనకల్/కామేపల్లి/కొణిజర్ల ఏప్రిల్30 ప్రభాతవార్త

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు మార్చి 23న గాలిమోటర్‌లో వచ్చిన కెసిఆర్ రైతులకు తక్షణమే రూ.10వేల పరిహారాన్ని ఇంటికి వెళ్ళేలోగా నిధులు విడుదల చేస్తానని

**జిల్లా పర్యటనలో షర్మిలకు స్వల్ప అస్వస్థత**

- రూ.10వేల పంట నష్ట పరిహారం ఎప్పుడిస్తారు
- ఇంటికెళ్లేలోగా ఇస్తానని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదు
- కెసిఆర్‌ది కిసాన్ బర్బాత్ ప్రభుత్వం
- పంటనష్ట పరిహార హామీకి దిక్కేలేదు
- రైతుబంధు పేరుతో సబ్సిడీలు మాయం
- మానిఫెస్టోలో లేని అంశాలకు వేలకోట్ల ఖర్చు
- నష్టపోయిన పంటలను పరిశీలించిన వైస్సార్‌టిపి అధినేత్రి షర్మిల

## కానిస్టేబుల్ అభ్యర్థుల రాత పరీక్ష

# ప్రశాంతం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన తుది రాత పరీక్ష ప్రశాతంగా జరిగిందని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఎస్పీ జి. వినీత్ ( ఖమ్మం ఇంచార్జ్ సీపీ) తెలిపారు. ఖమ్మం నగర పరిసర ప్రాంతాల్లో పరీక్ష కేంద్రాల్లో ఆదివారం జరిగిన పరీక్షలకు మొత్తం 12,143 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 11,985 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగ కుండా ఉండేందుకు జిల్లా పోలీసులు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు కోసం అభ్యర్థులను పరీక్ష నిర్వహణకు

2లో...















## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గిరిజన గురుకులం బాలికలకు ఆల్ ఇండియా స్థాయి ర్యాంకులు

16లో...




# గాలిమోటార్‌లో వచ్చి గాలి మాటలు చెప్పారు



(మొదటి పేజీ తరువాయి..)

తక్షణమే రైతులకు అందిస్తామని ప్రకటించారని, ఇప్పటివరకు ఆయన ఇంటికే పోలేదా అని వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఎద్దేవా చేసారు. నిధులు విడుదల చేయకపోవడం ఆయన అబద్దాల,మాయ మాటల హామీలకు నిదర్శనమన్నారు. ఆదివారం ఆమె పార్టీ నాయకులతో కలిసి అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించే కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పర్యటించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులతో ఆమె మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత నెలరోజుల కాలంలో పడిన అకాల వర్షాలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 50వేలకు పైగా ఎకరాల పంటనష్టం జరిగిందని, ఇదే మధిర నియోజకవర్గంలో 16వేల ఎకరాలకు చెందిన రైతులు నష్టపోయారన్నారు. రైతుబంధు పేరుతో రూ.5వేలు ఇస్తున్న కెసిఆర్ రైతులకు గత వైఎస్సార్ ప్రభుత్వ కాలంలో అందించిన సబ్సిడీలను ఎత్తివేసాడని, పంటలకు బీమా లేకుండా పోయిందని విమర్శించారు. కెసిఆర్ పాలనాకాలంలో రైతాంగానికి చెందిన రూ.14వేలకోట్లకు పైగా పంటనష్టాలను చవిచూసారని, ఏనాడూ రైతులను ఆదుకున్న పాపాన ఈప్రభుత్వం పనిచేయలేదన్నారు. కెసిఆర్ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షలకోట్ల అప్పుల పాలుచేసి ఖజానాను అప్పులమయంగా మార్చాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం కిసాన్ బరోసా ప్రభుత్వం కాదని కిసాన్ బర్బాత్ ప్రభుత్వ మనితీవ్రస్థాయిలో విమర్శించారు. మ్యానిఫెస్టోలో పెట్టని అంశాల మీద వేలకోట్లు ఖర్చు చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు, సెక్రెటరేట్, మిషన్‌భగీరథ వంటి వాటికి లక్షల కోట్లు ఖర్చుచేసారని పేర్కొన్నారు. అసలు సచివాలయానికే పోని కెసిఆర్‌కు వందలకోట్లతో భవంతులెందుకని ఆమె ప్రశ్నించారు.





రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోలేని సిఎం దేశాన్ని ఉద్దరిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నాడని విమర్శించారు. రైతులు పండించే పంటలకు భీమా ఉండాలని, అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన ప్రతి ఎకరాకు పూర్తిపరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట ఆపార్టీ రాష్ట్ర నాయకురాలు గడిపల్లి కవిత, మధిర నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు దొంతమాల కిశోర్ కుమార్‌తో పాటు పలువురున్నారు.

# ఏనాడైనా సచివాలయానికి వెళ్లావా..

**అప్పుల కుప్ప చేసి ఆర్భాటాలెందుకు**

**సచివాలయ నిర్మాణంలోనూ కమీషన్‌లే**

**వైఎస్‌ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**

రూ.16వందల కోట్లు ఖర్చు చేసి సచివాలయంను నిర్మించారని 9ఏండ్లలో 9సార్లు కూడా సచివాలయంకి కెసిఆర్ పోలేదని, సచివాలయానికి పోనప్పుడు ఇంత హంగు ఆర్బాటాలు ఎందుకని ప్రశ్నించారు. ఆదివారం కామేపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె ఇళ్లు లేని నిరుపేదలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రూ.లక్ష 20కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి రూ.70వేల కోట్లు తిన్నారని ఇప్పుడు సచివాలయం కట్టి అందులో కూడా కమీషన్లు తిన్నారని ధ్వజమెత్తారు.సంక్షేమ పథకాలు అమలు చేస్తే కేసీఆర్‌కి కమిషన్లు రావు,అందుకే మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని రూ.4లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని ఇంత అప్పు చేసినా గ్రామాల్లో



గుడిసెలేనని, రాష్ట్రంలో 30లక్షల మందికి ఇళ్ళు లేవనిఅన్నారు.దివంగత సిఎం వైఎస్ఆర్ 5ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి 40లక్షల పక్కా ఇళ్ళు ఇచ్చారని తెలిపారు.30లక్షల పేద కుటుంబాలుకు పక్కా ఇండ్లు ఇవ్వాల్సి వుండగా 3లక్షల ఇండ్లు కూడా నిర్మించలేదని కేవలం లక్షన్నర ఇండ్లు కట్టారని ఇందులో 25వేల మందికి ఇచ్చారని అన్నారు.డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకాన్ని పటిష్టంగా అమలు చేయడం లేదు,అందరికి ఇండ్లు ఇస్తామని కేసీఆర్ ఎందుకు హామీ ఇచ్చినట్లు...? అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలని ఎందుకు చెప్పినట్లు..? కేసీఆర్ ఓట్ల కోసం మ్యానిఫోస్టో పెట్టాడు, మ్యానిఫెస్టోలో పెట్టిన ఒక్క అంశం కూడా నెరవేర్చలేదని తెలిపారు..ఖమ్మం జిల్లాలో అకాల వర్షాల వలన వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని బాధిత రైతులకు పరిహారంగా రూ.10వేలు ఇస్తాం అని చెప్పి స్వయంగా కెసిఆర్‌యే మోసం చేశాడని విమర్శించారు.ఏ ఒక్క రైతుకి నష్టపరిహారం అందలేదని తెలిపారు.కేసీఆర్ మత్తును ప్రజలు వదలించాలని అన్నారు.హంగు ఆర్బాటాలకు ఖజనా ఖర్చు పెట్టకుండా సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టాలని, కేసీఆర్ బతుకమ్మ చీరలు అని ఇస్తే అవి మహిళలు ఇండ్లకు దండెలుగా కట్టుకొనే పరిస్థితి ఉందని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అమలుకు నోచుకోలేదని, అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించడంలో కేసీఆర్ విఫలం చెందారని అన్నారు.

**షర్మిలకు స్వల్ప అస్వస్థత**

అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాల పరిశీలనకు ఆదివారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో షర్మిల పర్యటించారు. ఈ సందర్భంగా వడగండ్ల వానకు పూర్తిగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించే క్రమంలో పంట పొలాల్లోకి వెళ్లిన ఆమె అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడుతున్న సమయంలో అస్వస్థతకు గురయ్యారు. మీడియాతో మాట్లాడుతుండగా ఆమెకు కళ్లు తిరగడంతో పక్కనే ఉన్న పార్టీ మహిళా నేతలు ఆమెను పట్టుకుని పంట పొలంలోనే కూర్చోబెట్టి సపరిచర్యలు చేసిన అనంతరం షర్మిల కాస్త కోలుకున్నారు. అనంతరం ఆమె బోనకల్ పర్యటనకు వెళ్లారు.

## కానిస్టేబుల్ అభ్యర్థుల తుది రాత పరీక్ష ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

గంట ముందుగా అనుమతించారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగింది . పరీక్ష కేంద్రాలు, నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అడిసనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ సుభాాచంద్రబోస్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ట్రైనీ ఐపీఎస్ అవినాష్‌కుమార్, ఏసీపీలు గణేష్, రామోజీ రమేష్, భస్వారెడ్డి, రహమాన్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన కార్మిక విప్లవ ధృఢసంకల్పంతో జరుపండి

**సీపీఐ(మావోయిస్టు) డివిజన్ కార్యదర్శి ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ కార్మిక వర్గ దినోత్సవం మేడే 2023ను పట్టణాలలో, నగరాలలో, ఫ్యాక్టరీలలో, పనిస్థలాలలో గ్రామగ్రామాన కార్మిక వర్గ విప్లవ ధృఢ సంకల్పంతో జరపాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరిసీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది. ముందుగా తమ హక్కుల సాధన కోసం ప్రాణాలు అర్పించిన శ్రమజీవులందరికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని, సామ్రాజ్యవాదానికి, తమ తమ దేశాల్లో దళారీ దోపిడి ప్రభుత్వ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడుతున్న ప్రపంచ కార్మికవర్గానికి ఈ సందర్భంగా రెడ్ సెల్యూట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మేడే ప్రపంచ కార్మిక వర్గ పోరాట దీక్ష దినమని, కార్మిక వర్గం స్వేచ్ఛ, స్వాతంత్ర్య, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం తన బలబలాలను బేరీజు వేసుకుని నిర్విరామంగా మరింత ధృత నిశ్చయంతో పోరాడడానికి తమ శక్తినంతటిని సమీకరించుకునేందుకు నడుం బిగించే దినమని, తమ తమ దేశాలలో కార్మిక విప్లవ విజయానికి తద్వారా ప్రపంచ సోషలిస్టు విజయానికై ప్రతినబూనే రోజని తెలియజేశారు. నేడు ప్రపంచ సామ్రాజ్యవాదం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని, ఈ సంక్షోభం నుండి బయటపడడానికి ప్రపంచ మార్కెట్ కోసం యుద్దాలను సృష్టిండం, యుద్దాలను చేయడం, వారి దళారీ ప్రభుత్వాల ద్వారా ప్రపంచ నయా ఆర్థిక విధానాలను అమలు చేయించడం, కార్మిక శ్రమశక్తిని వెనుకబడిన దేశాల సంపదను దోచుకుంటుందని, ఇంకా దోచుకోవడానికి కుట్రలకు, కుహకాలకు పాల్పడుతుందని, ఇందులో భాగంగానే దోపిడీ దళారీ ప్రభుత్వాలు వారీ రాజా ప్రసాదమైన అతఃపురం లాంటి పార్లమెంట్‌లో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను సవరించి 4 లేబర్‌కోడ్‌లుగా కార్మిక వ్యతిరేక చట్టాలు చేసి కార్మిక హక్కులను కాలరాయడం, వ్యవసాయ వ్యతిరేక చట్టాలు, మత మైనార్టీ వ్యతిరేక చట్టాలు, జాతుల, ఆదివాసీల స్వయం ప్రతిపత్తి వ్యతిరేక చట్టాలు చేయడం, ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరించడం, నిత్యావసర సరుకుల ధరలు పెంచడం, ప్రతి వస్తువుపై జీఎస్టీ రూపంలో దోచుకోవడం లాంటి పనులు చేస్తున్నాయని, వీటన్నింటిని వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, అన్ని రకాల ఉద్యోగులు, మత మైనార్టీలు, అన్ని రకాల ఉద్యోగస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కర్షకులు, ఆదివాసీలు, దళితులు, మొదలగు అన్ని సక్షన్ల ప్రజలు వేరు వేరు జెండాల కింద పోరాడుతున్నారని, వీరి తరుపున మాట్లాడిన, మద్దతు తెలిపిన ప్రగతిశీల ప్రజాస్వామికవాదులను, జర్నలిస్టులను, మానవ హక్కుల కార్యకర్తలను అరెస్టు చేసి ఊపా, దేశ ద్రోహం లాంటి క్రూరమైన కేసులు పెడుతూ, బెయిల్, ట్రీట్‌మెంట్ కనీస సౌకర్యాలు కూడా దొరకకకుండా జైళ్ళల్లోనే చనిపోయే విధంగా చేస్తున్నారని, బీజేపీ బ్రాహ్మణీయ మనువాద ప్రభుత్వ ఫాసిస్టు నిర్బంధకాండకు వ్యతిరేకంగా పోరాటాలు జరుగుతున్నాయని, ఈ వేరు వేరు జెండాల క్రింద జరుగుతున్న పోరాటాలను ఏక త్రాటిపై తెచ్చి నాయకత్వం అందించాల్సిన చారిత్రాత్మక కర్తవ్యం, బాధ్యత బాధర కార్మిక వర్గం మీద ఉందని పేర్కొన్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అయితే ఛత్తీస్‌ఘడ్ ఆదివాసుల గ్రామాల, అడువల, పొలాలపైన 2021,2022, 2023 సంవత్సరాలలో నాలుగు సార్లు డ్రోన్‌ల ద్వారా బాంబులు వేశారని, హెలికాప్టర్‌లతో కాల్పులు చేశారని, ఈ ఎయిర్ స్ట్రయిక్‌తో ఒక ఆదివాసీ మహిళ చనిపోయిందని, కొంతమంది గాయపడ్డారని, ఈ యుద్దాన్ని 30 దేశాల కార్మిక వర్గ ప్రజలు ఖండించారని ఆదివాజీ ప్రజాపోరాటానికి మద్దతుగా నిలబడ్డారని అన్నారు. కానీ సీపీఐ, సీపీయం(ఎం.ఎల్), సీపీఐ(ఎం), అంబేద్కరిస్టులు, అంబేద్కరిస్టులు పార్టీలు, భాతర రాజ్యాంగం ప్రకారం పాలన చేస్తామని చెప్పుకునే బూర్జువా పార్టీలు ఆదివాసీలపై మోడీ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగేతర ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చేస్తున్న ఎయిర్ స్ట్రైక్‌ను ఖండించడం లేదంటే బిజేపీ ప్రభుత్వ బ్రహ్మణీయ మనువాద పాలన ఎంత ఫాసిస్టుగా ఉందో అర్థం చేసుకోవచ్చునని, ఈ ఫాసిస్టు ప్రభుత్వానికి భయపడి బానిసై బ్రతికేకంటే బలుసాకు తినైనా బ్రతుకవచ్చునే ఆలోచనలో ఉన్నట్టున్నారని ఆరోపించారు. ఈ పిరికి మౌనాన్ని బద్దలు కొట్టించే బాధ్యత ఈ దేశ కార్మికవర్గంపై ఉన్నదని అన్నారు. కార్మిక కర్షకులారా, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు, హమాలీలు, మేస్త్రీలు, రిక్షావాలాలు డ్రైవర్‌లు, సఫాయి కార్మికులు, పువ్వులు, కార్మిక వర్గ మేధావులు, జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలు, అన్ని రకాల పీడిత ప్రజలు, మీరెక్కడుంటే అక్కడ నగరాలలో, పట్టణాలలో, ఫ్యాక్టరీలలో, పనిస్థలాలలో మేడేను కార్మిక వర్గ విప్లవ స్ఫూర్తితో జరుపండి, భవిష్యత్ పోరాటాలకు ఊపిరిలుదండి .. అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు. సకల దేశ కార్మికులారా ఏకం కండి, కార్మిక వర్గ అంతర్జాతీయ వర్ధిల్లాలి, ఇంక్విలాల్ జిందాబాద్, దండకారణ్య ఆదివాసీలపై ఎయిర్ స్ట్రైకని ఆపివేయాలి, ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాల్లి అంటూ నినాదాలు లిఖించారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరు కాపులకు 20 సీట్లు కావాలని డిమాండ్

## వంగవీటి మోహన్‌రంగా ఆత్మీయుల జిల్లా కమిటి సమావేశంలో నాయకులు తీర్మానం

*తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

దివంగత వంగవీటి మోహన్‌రంగ అభిమానుల జిల్లా కమిటి సమావేశం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో జరిగింది. ఆదివారం సూదా నరసింహారావు గృహంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో వంగవీటి మోహన్‌రంగా విగ్రహాల ఏర్పాటుకు కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానిస్తూ 27 శాతం ఉన్న మున్నూరు కాపులకు రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో 20 సీట్లు ప్రధాన పార్టీల నుండి డిమాండ్ చేయాలని తీర్మానించినట్లు తెలిసింది. పార్టీలు వేరైనా కులపరంగా అంతా కలిసి ఉండాలని చర్చించినట్లు తెలిసింది. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్నూరు కాపులకు ప్రాధాన్యత లేదని, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మున్నూరు కాపు సంఘాలు ఉండగా వాటిని ఒకే గొడుగు క్రింద విలీనం చేయటంలో వద్దిరాజు రవిచంద్ర కృషిచేశారని ఆయనకు రాజ్యసభ సభ్యులుగా ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా



సమావేశంలో నాయకులు చర్చల్లో ఈ విషయం వెల్లడించారు. 27 శాతం ఉన్న మున్నూరు కాపులు 2 శాతం కూడా లేని కులాలకు ఊడిగం చేస్తున్నారని ఓ నాయకుడు ఆరోపించడం విశేషం. అయితే ప్రధానంగా వంగవీటి మోహన్‌రంగ విగ్రహాలు ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి బాపట్ల మురళి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నూకల రంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సత్యనారాయణ, నియోజకవర్గ కోఆర్డినేటర్ మాధురి మధు, బూర్గంపాడు మండల అధ్యక్షులు వారాల వేణు, పినపాక మండల అధ్యక్షులు బొడ్డు ఏసుబాబు, మున్నూరు కాపు సీనియర్ సిటిజన్ విభాగం రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ డిఎస్పీ కేదాసు నరసయ్య, సూదా నరసింహారావు, దాలంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చిన పూర్వ విద్యార్థులు

### - గురు దక్షిణ చెల్లించుకున్న శిష్యులు

*తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 30 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంకు తరలివచ్చారు. 1994-95 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమావేశమై ఆనాటి సంఘటనలను గుర్తుచేసుకున్నారు. ఆనాడు పాఠశాలలో విశాలమైన క్రీడా స్థలం



ఉండగా నేడు వివిధ రకాల భవనాలు నిర్మాణం చేపట్టడంతో పాఠశాల రూపు రేఖలే మారిపోయాయని వాపోయారు. ఆడుకోవడానికి ఆనాడు విశాలమైన మైదానం ఉండగా నేడు ఆ పరిస్థితి లేకుండాపోయిందని గుర్తు చేసుకున్నారు. కొంత మంది ఉన్నత స్థానాల్లో స్థిరపడినట్లు పరిచయ కార్యక్రమాల్లో వెల్లడించగా గురువులు పులకరించిపోయారు. తమ శిష్యులు ఉన్నత స్థానాలకు ఎదగటం కంటే తమకు అంతకంటే ఏం కావాలని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తోటి సహచరులను కూడా ఆదుకోవాలని గురువులు విజ్ఞప్తి చేశారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో హాజరై తమకు విద్య నేర్పిన గురువులకు గురుదక్షిణ చెల్లించడంతో పాటు చదువు నేర్పిన పాఠశాలకు దాదాపు రూ. 40 వేలు విలువచేసే స్పీకర్లను హెచ్ఎం ఎన్. దామోదరప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు కిషోర్‌బాబు, హైమావతి, నున్నా ప్రదీప్, కృష్ణయ్య, పెంటయ్యలను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులతో హాజరై యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫొటోలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కార్యక్రమానికి దాసరి కృష్ణారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో స్వర్ణ బాలరాజు, కటికి వెంకటరామారావు, షేక్ ఈసుబ్, షేక్ నజీర్, షేక్ ఆసిఫ్, దగ్గుల ఝాన్సీ, తుమ్మలపల్లి రామారావు, చాపల నరసింహారావు, నంబూరి కనకదుర్గా ప్రసాద్, బండారు ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

*తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె ఆదివారం మూడవ రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని ప్లేకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. వారికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి షేక్ లాల్‌మియా, ఐఎఫ్‌టియూ జిల్లా ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాసరావు సంఘీభావం తెలపగా ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



*తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేందస్వామి జీవ సమాధిలో పోయిన రోజు సందర్భంగా ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కత్రోజు సునీత, కొక్కొండ సునీత, కత్రోజు గోవిందమ్మ, భక్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎస్ఐ చొరవతో ఆదివాసీ విద్యార్థులకు చేయూత



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 30*

ఆదివాసవీ విద్యార్థుల ఇబ్బందులు తెలుసుకున్న కారేపల్లి ఎస్ఐ పి రామారావు చొరవతో ఆదివారం విద్యార్థులకు నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేసారు. నాగర్‌కర్నూల్, ఆసిపాబాద్, ఆదిలాబాద జిల్లాల్లో మారుమూల ఆదివాసీ కొలం గూడెలో నల్లమల్ల చెంచు పెంటల గ్రామాలకు చెందిన 11 మంది బలహీన గిరిజన తెగలకు చెందిన విద్యార్థులు ఖమ్మం మహమ్మదీయ కాలేజిలో భి పార్మసి చదువుతున్నారు వరంగల్ క్రాస్ రోడ్‌లోని వాయుపుత్ర నగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్న క్రమంలో ఆర్డికంగా నిత్యావసర వస్తువులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆసిపాబాద్‌కు చెందిన ఆత్రం బాబూరావు ఫోన్ ద్వారా ఎస్ఐకు తెలిపారు. సమస్య తెలుసుకున్న ఎస్ఐ విద్యార్థులకు నిత్యావసర వస్తువులను అందజేసారు.

## బాధిత కుటుంబానికి చేయూత

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 30*



సింగరేణి మండలం మాదారం పంచాయతీ గోవిందు తండాకు చెందిన నాగేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం వలన ఆ కుటుంబానిక పదో తరగతి పూర్వ విద్యార్డులు ఆర్డిక సహాయం అందజేసారు. సమాచారం తెలుసుకున్న పదో తరగతి 2002 బ్యాచ్ విద్యార్డులు రూ. 13600లను నాగేశ్వరరావు కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో బానోతు కోటి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 30*

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ పరిధిలోని బిక్యాతండాలో పొంగులేటి అనుచరుడు సాపావట్ నాగులు మరదలు ఝాన్సీ రాంబాబుల వివాహ వేడుకకు ఆదివారం పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి హాజరై ఆశీర్వదించారు. నూతన వదూవరులకు పట్టు వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వర్గీయులు ఇమ్మడి తిరుపతిరావు, సింగరేణి పంచాయతీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీనునాయక్, మల్లేష్‌యాదవ్, ఎండి హనీఫ్, సింగరేణి ఉపసర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 30*



సింగరేణి మండలం పోలంపల్లికి చెందిన గుగులోతు సాలి (35) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా మండల బిఆర్ఎస్ నేతలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాదిత కుటుంబానికి ప్రగాడ సానుబూతి తెలుపుతూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు గుగులోతు సక్రు, బానోతు కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు జర్పుల దోనీ, నాయకులు గుగులోతు తేజ్యా, దారావత్ బజ్యా, బానోతు తులసిరాం, కల్యాణ్, గుగులోతు రమేష్, లాలు, బజ్యా తదితరులు పాల్గొన్నారు.




## ఐఎఫ్‌టీయూ మేడే పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్ 30:



మణుగూరు పట్టణంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కార్యాలయం నందు మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మిడిదొడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా 137వ మేడే దినోత్సవంను ఘనంగా జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, గురుమూర్తి, రవి, సంజీవరావు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా

మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్ 30:



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తాచాటాడు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్ వివరాలు వెల్లడించారు. ఎంపీసీ విద్యార్థి బి.భరత్ 59.99 శాతం మార్కులు సాధించాడని చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి భరత్‌ను కళాశాల, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## మంగువాయిబాడువాలో శక్తి శ్రద్ధలతో వేల్పుల పండుగ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



మండల పరిధిలోని మంగువాయిబాడువా గ్రామంలో ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్లూరి వారి వేల్పుల పండుగను ఆదివారం గ్రామస్తులు నిర్వహించుకున్నారు. మూడవ గట్టు మర్వాజ గోత్రం వారు నిర్వహించే వేల్పుల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని వెంకటాపురం మండలం వెదిరె గ్రామం వరకు పాదయాత్రగా తరలివెళ్లారు. గ్రామపెద్దలు వెంకటేశ్వర్లు, సతీష్, నర్సింహారావు, జగపతి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం నుండి దళిత బంధు దాకా అన్ని సంక్షేమ పథకాలలో అవినీతి ఉంది

### -మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పీ

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



స్థానిక అంబేద్కర్ సెంటర్ బూర్గంపహాడ్ నందు మహా జననేత మందకృష్ణ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల వివరాలను తక్షణమే బహిరంగపరిచి, దళిత బంధు లబ్ధిదారులకు డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వాలని, అర్హత గల ప్రతి ఎస్సీ కుటుంబానికి దళిత బంధు పథకం అమలు చేయాలని, హైకోర్టు సుమోటోగా తీసుకొని కేసు పెట్టి విచారణ చేయాలని డిమాండ్‌తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్టీ, మిషన్ 50 కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియార్, ఎంఎస్పీ మండల కో ఆర్డినేటర్ దేపంగి రామచందర్‌లు మాట్లాడుతూ.. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడితే దళితులకు చేసిన మోసం చెరిగిపోదని, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెడితే దళితులకు చేసిన అన్యాయం మరచిపోమని, దళితుడే ముఖ్యమంత్రి అయితే 250 విగ్రహం పెట్టె వాళ్ళమని, దళిత ముఖ్యమంత్రిపై మోసం, మూడు ఎకరాల భూమి పక్కన పెట్టడం, దళితుల భూములు గుంజుకొని స్మశాన వాటికలు కట్టడం, పల్లె ప్రకృతి వానలు, డంపింగ్ యార్డులు కట్టడం మొదలగు అణచివేత చర్యలు దళిత సమాజం మరచిపోలేదని, ఓట్ల కోసం విగ్రహాలు, పేర్లు పెడితే దళితులు నమ్మరని అన్నారు. దళితుల కోసం మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కేసీఆర్ మీద పోరాటాన్ని చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజ్వరేషన్ పోరాట సమితి నాయకులు రాజేష్, రవి, వేణు, వినోద్, సాంబ, సంతోష్, చంటి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయండి

### -బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే సభ వాల్ పోస్టర్‌లు విడుదల

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మే 7వ తేదీన హైదరాబాద్‌లోని జరూర్‌నగర్‌లో జరిగే తెలంగాణ భరోసా సభనువిజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో సెక్టార్ అధ్యక్షుడు జనగాం వంశీ అధ్యక్షతన తెలంగాణ భరోసా సభ వాల్‌పోస్టర్‌లను ఆ పార్టీ కార్యకర్తలు విడుదల చేశారు. అనంతరం బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కంచర్ల సింహాద్రి మాట్లాడుతూ .. దొరల గడీల పాలనలో తెలంగాణ బంధీ అయ్యిందని, తెలంగాణలోని రైతులకు మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, నిరాశ మిగిలిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీన్‌కుమార్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ భరోసా సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు పొడుతూరి రవీంద్రప్రసాద్, కనుకుసాగర్, శివాజీ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

### -ప్రారంభించిన జడ్పీటీసి కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



సహాయం అందించడంలో మానవత్వానికి మారుపేరుగా మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్, చేయూత బ్లడ్ డోనర్స్ వారు నిలివారని జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం చేయూత ట్రస్ట్ సౌజన్యంతో పాల్వంచకి చెందిన విజయ్ కేర్ ఆసుపత్రి వారిచే మెగా హెల్త్ క్యాంపు మొరంపల్లి బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 200 మందికిపైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇందులో ప్రధానంగా 50 మందికిపైగా గుండెకు సంబంధించిన ఈసీజీ టెస్ట్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. చేయూత ట్రస్ట్ ఏర్పాటు చేసిన అతికొద్ది నెలలోనే మండలమే కాక ఇతర మండలాల్లో కూడా మంచి గుర్తింపు పొందిందని, ప్రజాసేవలో ముందుండి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్ఐ సంతోష్, డాక్టర్ గోపి నందన్, డాక్టర్ అనూష లక్ష్మి, డాక్టర్ తేజస్విని, సిబ్బంది ఆరిఫ్, నిర్మల, శిరోమణి, విజయ సుధారాణి రామకృష్ణ, సమీరా, చేయూత ట్రస్ట్ సభ్యులు, చేయూత బ్లడ్ డోనర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల (ప్రభాతవార్త):



చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద మీకోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు 76వ వారం, ప్రతి ఆదివారం అన్నదానం, కార్యక్రమంలో భాగంగా అన్నపరెడ్డి చెన్నకేశవరావు జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యుల వితరణతో సుమారు 300 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిటాల రమణ మాష్టారు, దొడ్డి రమణారావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి సూరిబాబు, మర్ల రాజా, మచ్చ రఘు, ఉమ్మలేటి మల్లికార్జునరావు, దొడ్డ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ శుభకార్యాలను ఇదే విధంగా పేదవారి దీవెనలతో జరుపుకోవాలని సంస్థ సభ్యులు కోరారు.




# కట్టమైసమ్మ తల్లికి 'స్విమ్మర్స్' పూజలు



మధిర,ఏప్రిల్30ప్రభాతవార్త

మధిర పట్టణంలోని పెద్దచెరువు వద్ద వేంచేసి ఉన్న కట్టమైసమ్మ అమ్మవారికి ప్రతిఏడాదిలాగే ఆదివారం మధిర స్విమ్మర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్విమ్మర్స్ కుటుంబసభ్యులు, మహిళలు అమ్మవారికి బోనాలను నివేదనలను సమర్పించారు. అనంతరం స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాల ఆవరణలో ఆత్మీయసమ్మేళనాన్ని అధ్యక్షుడు జంగా నర్సింహారెడ్డి, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. ఈకార్యక్రమానికి వైరా, జగ్గయ్యపేటలకు చెంది జాతీయస్థాయిలో గుర్తింపు సాధించిన ప్రముఖ స్విమ్మర్స్, కృష్ణాజిల్లా స్మిమ్మర్స్ ఆసోసియేషన్ ముఖ్యులు, మధిర పట్టణానికి చెందిన వైద్యులు, ప్రజాప్రతినిధులు, వివిధరంగాలకు చెందిన ప్రముఖులు ఈకార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతూ ఆరోగ్యానికి శారీరక శ్రమను కలిగించే ఈత అనేది ప్రతిఒక్కరికి ముఖ్యమైన వ్యాయామంగా పేర్కొన్నారు. ఒక ఆసోసియేషన్‌గా ఏర్పడి భిన్నత్వంలో ఏకత్వాన్ని, ఐకమత్యంతో సభ్యులంతా ఒకేకుటుంబంగా ఉంటూ సాంప్రదాయ వేడుకలను, సామాజికసేవను, ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తాన్ని అందిస్తూ ఆదర్శంగా మధిర స్విమ్మర్స్ నిలవడం గర్వంగా ఉందన్నారు. ఈప్రక్రియను కొనసాగిస్తున్న అధ్యక్షుడు నర్సిరెడ్డితో పాటు కమిటిసభ్యులను అతిధులు అభినందించారు. కార్యక్రమంలో బాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అలరించారు. ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు తిరుపతిరెడ్డి రూ.1లక్ష విరాళాన్ని అందచేసారు. జింకల కోటేశ్వరరావు, కొండూరు యలమందరావు, గోవర్ధన్‌రెడ్డి, సంతోష్‌కుమార్, బజాజ్‌సాంబిరెడ్డి, రెహమాన్, శీలంశ్రీనివాసరెడ్డి, దేవరపల్లిశాంతకుమార్, మేకల ఉపేందర్, బూక్యాహనుమ, మూర్తి, చుక్కారాంబాబు, చలువాది రాజశేఖర్, కంచిపోగు ఆదాం, షేక్‌సుకూర్, ఇన్‌స్టైల్‌రాము, చింతలఅప్పారావు, మస్తాన్‌రెడ్డి, ఎల్‌విరెడ్డి, ముక్కెరరాజశేఖర్, శ్రీనివాసాచారి, ఉపేంద్ర, కస్తాలసతీష్, మాచర్లశ్రీనివాసరావు, శ్రీరామోజు శరత్‌చంద్ర, షర్వాన్, జంగాఅరుణ, జింకల రాజేశ్వరి. రేగళ్ళఝాన్సీ, బూక్యా శారదలతో పాటు పలువురు ఉన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

మధిరటౌన్,ఏప్రిల్30ప్రభాతవార్త

మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో కురిసిన అకాలవర్షం పడిన పిడుగుపాటుకు రైతు ఇమ్మడి సాంబయ్యకు చెందిన గేదె మృత్యువాతపడింది. వర్షం కురుస్తున్న సమయంలో మేతకు వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో ఈప్రమాదం జరిగినట్లు రైతు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. మంజూరైన వారి ఇంటింటికి వెళ్లి అట్టి చెక్కులను పంపిణీచేశారు. బాధితకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యంతోపాటు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందన్నారు. అనంతరం ఆమె వీధిలైట్లను గ్రామంలో ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలకు అడ్డు వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించారు.

## హరిద్వార్లో వైభవంగా ముగిసిన సప్తాహం

కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



గంగా పుష్కరాల సందర్భంగా కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రమైన హరిద్వార్లో గత వారం రోజులుగా నిర్వహించిన హరే రామ నామ సంకీర్తన సప్తాహం అత్యంత వైభవంగా ఆదివారం ముగిసింది. భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ నేతృత్వంలో సుమారు 60మంది భక్తులు కామేపల్లి నుండి తరలివెళ్ళి 7రోజుల పాటు హరే రామ నామ సంకీర్తనను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా ప్రతి రోజు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు రామానుజ దాసుచే రామాయణ ప్రవచనం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్, కేశగాని నాగయ్య, బండి శ్రీనివాస్, మేకల నాగేష్, భాగ్యమ్మ, సర్వ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## వన్ నోటిఫికేషన్ వన్ టైమ్ రెగ్యులరేషన్



కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

కామేపల్లి ఎంపిడివో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. రాష్ట్ర, జిల్లా కమిటి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె నిర్వహిస్తున్నారు. తమను రెగ్యులర్ చేసేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ, ఉపాధ్యక్షులు బానోత్ రవికుమార్, జనరల్ సెక్రటరీ పెండ్ర అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ధరావత్ చరణ్, కోశాధికారి లకావత్ మోహన్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హట్కర్ పార్వతి ఆదివారం స్పష్టం చేశారు. వన్ నోటిఫికేషన్ వన్ టైమ్ రెగ్యులరేషన్ నినాదాంను పెద్దపెట్టున చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.కోటేశ్వరరావు, గౌరవసలహాదారు మల్లాది భాస్కర్, ఎం.సురేష్, బి.అనురాధ, భార్గవి తేజ, ఎం.రాజ్‌కుమార్, డి.రమేష్, భూక్యా వెంకటేష్, బి.విజయ, వై.విజయ, ఎల్.సురేష్, బి.అనిల్‌కుమార్, వి.రవికుమార్, ఎం.రవికుమార్, ఎన్.రవికుమార్, టి.రమేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

వేలేరు ప్రభాతవార్త ఏప్రిల్ 30:

మండల కేంద్రంలోని మల్లికుదుర్ల గ్రామంలో జడ్పిటిసి చాడ సరిత అత్త చాడ వినోద, బొల్లెపెల్లి కుమార స్వామి, బట్టు మౌనిక, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి తన ప్రగాడ సానుభూతిని సంతాపం తెలిపారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెసిరెడ్డి సమ్మిరెడ్డి, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, గుజ్జుల రాంగోపాల్ రెడ్డి, సర్పంచ్ జోడుముంతల రమేశ్, ఎంపిటిసి బాల్లే వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు విజయపూరి మల్లిఖార్జున్, ఏలూరి వీరయ్య, శంకర్ రావు, మాజీ ఎంపిపి రవిందర్ రావు, పిఎసి డైరెక్టర్ బైరబోయిన ఘట్టయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు మారబోయిన రాజు, అండీరు రవిందర్, నాయకులు అవునూరి శ్యాం తదితరులు పాల్గొన్నారు

## వాసవిమాతకు ప్రత్యేకపూజలు -108కలశాలతో మహిళల ఊరేగింపు

మధిర,ఏప్రిల్30ప్రభాతవార్త



శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 1016వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద నుండి 108కలశాలతో వివిధ రకాల ద్రవ్యాలు, పండ్ల రసాలతో మహిళభక్తులు ప్రదర్శనగా అమ్మవారిని కీర్తించుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. ఈప్రదర్శనలో మండల



పరిధిలోని మాటూరుపేటకు చెందిన శ్రీసీతారామంజనేయకళాపరిషత్ ఛైర్మనన గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో విధ్యార్ధినీలు అమ్మవారి రూపాలైన లక్ష్మీ, సరస్వతి, పార్వతిదేవిల అలంకరణలతో ముందునడిచారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో పూజలను, నివేదనలను నిర్వహించారు. ఈకార్యక్రమం అనంతరం సాయంత్రం అమ్మవారిని గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాలలో భక్తులకు ఆలయ కమిటి అధ్యక్షుడు కపిలవాయిజగన్మోహన్‌రావు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లతో పాటు తీర్ధప్రసాదాల వితరణను చేసారు.

## జెఇఇ మెయిన్స్‌లో మాటూరు విద్యార్థికి ర్యాంకు

మధిర,ఏప్రిల్30ప్రభాతవార్త



జెఇఇ మెయిన్స్ సెషన్2 ఫలితాలలో మండల పరిధిలోని మాటూరుపేటకు చెందిన సాధం రామకృష్ణ 98.98శాతం మార్కులతో2738 ఓబిసి ర్యాంకు సాధించాడు. ఇతను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1నుండి 10వతరగతి వరకు విద్యనభ్యసించి ఇంటర్‌విద్యను గౌలిదొడ్డిలోని ప్రభుత్వ సోషల్‌వెల్ఫేర్ కళాశాలలో చదివాడు. మద్యతరగతి కుటుంబానికి చెందిన ఈవిద్యార్థి పట్టుదలతో ర్యాంకు ను సాధించడం పట్ల ఎం ఇవో వై.ప్రబాకర్, హెచ్‌ఎం డిఎస్.కృష్ణమాచార్యులు పలువురు ఉపాధ్యా యులు, గ్రామస్తులు అభినందించారు. అడ్వాన్స్‌డ్‌లో కూడా మెరుగైన ర్యాంకును సాధించి ట్రిబుల్‌ఐటిలో సీటుసాధించాలని ఆకాంక్షించారు.

## విశ్రాంత హెచ్‌ఎం శీలంవెంకటేశ్వరరెడ్డి మృతి

మధిరటౌన్,ఏప్రిల్30ప్రభాతవార్త



మండల పరిధిలోని మాటూరుపేట గ్రామానికి చెంది మధిరలో నివాసముంటున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శీలంవెంకటేశ్వరరెడ్డి ఆదివారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇంటివద్ద చికిత్స పొందుతున్నారు. 1983లో వీరులపాడు మండలం జయంతి జడ్పీహైస్కూల్‌లో సోషల్ టీచర్‌గా విధుల్లో చేరి 2014లో ఊటుకూరు హైస్కూల్ హెచ్‌ఎంగా ఉద్యోగవిరమణ చేసారు. ఈయన ఎస్‌టిఎఫ్ రాష్ట్రనాయకుడు కోటిరెడ్డికి మామ. ఈయనకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్నమున్సిపల్ వైస్‌ఛైర్మన్ శీలం విద్యాలత, వెంకటరెడ్డి దంపతులతో పాటు పలువురు ఆయన పార్ధీవదేహాన్ని సందర్శించి నివాలుర్పించారు. ఎమ్మెల్యే మల్లుభట్టి విక్రమార్క సతీమణి నందినీతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరంశెట్టి కిశోర్, బాలరాజు, ఉద్దండయ్య, కర్నాటిరామారావు, వెంకటేశ్వరరెడ్డి కుటుంబసభ్యులను, మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికిచెంది ఇటీవలి మృతిచెందిన కాంగ్రెస్ నాయకుడు నల్లపు నరసయ్య కుటుంబాన్ని పరామర్శించారు.




# ఘనంగా వాసవీ అమ్మవారి జయంతి వేడుకలు

**- ప్రత్యేక కుంకుమార్చన పూజలు, అభిషేకాలు**

*జూలూరుపాడు, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. వాసవీ మహిళలు కలశాలతో ప్రదర్శనగా జై వాసవీ... జైజై వాసవీ అంటూ నినాదాలు చేస్తూ కల్యాణ మంటపానికి చేరుకున్నారు. పూజారులు శ్రీరామచంద్రమూర్తి, సాయికృష్ణ శర్మల మంత్రోచ్చారణల నడుమ గణపతి పూజ, వాసవీ మాతకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. వాసవీ మాత కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాల వినియోగం జరిగింది. మండల ఆర్యవైశ్య సంఘం పర్యవేక్షణలో



జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్, మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రసాదరావు, తొండపు సుబ్బారావు, కొదుమూరి భానుప్రకాష్, గురునాథం, పెండ్యాల రామనరసింహారావు, కంచర్ల రామారావు, పెండానయల రాజశేఖర్, తొండపు సరిత, కురివెళ్ల సంధ్యారాణి, తొండపు నవీన్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, వందనపు కమలాకర్, కురివెళ్ల కృష్ణారావు, చిట్లూరి మహేష్‌బాబు, పార్థసారధి, సనత్ కుమార్, వెచ్చా రమేష్, పెండ్యాల మురళి, నరసింహారావులు పాల్గొన్నారు.

## మెపా ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*




ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎంఈపీఏ) మెపా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేష్ ముదిరాజ్ సమక్షంలో మెపా డైరీ, క్యాలెండర్, మాస పత్రికలను ఆవిష్కరించారు. కొత్తగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని



ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా నాయిని రాజేష్, ప్రధాన కార్యదర్శిగా బండారి సాగర్, పగడాల శ్రీనివాస్, సానబోయిన రాజు, గుంట హనుమంతరావు, దువ్వసంపత్, రాగుల హరీష్, కోల నాగవర్మ, సొప్పరి క్రాంతి, సొప్పరి రజనీకాంత్, బుర్ర సతీష్, గొలుసు నవీన్, నందా గురుమూర్తిలతో పాటు మహిళా వింగ్ జిల్లా అధ్యక్షురాలిగా సొప్పరి జ్యోతి, కాసబోయిన సుజాత, నాయిని రజిత, బోళ్లబోయిన లక్ష్మీ, నెల్లి స్వప్న, గాయత్రి, బండారి శ్రావణసంధ్యలను నియమించారు.

## ముగిసిన పెద్దమ్మతల్లి కొలుపులు

*ములకలపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*



మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన పెద్దమ్మతల్లి కొలుపు ఆదివారం ముగిసాయి. ములకలపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఈసం వెంకటేశ్వర్లు - పార్వతి దంపతులు ప్రతి ఏడాది నిర్వహిస్తూ వస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగిన పెద్దమ్మతల్లి కొలుపులు కన్నుల పండవగా సాగింది. అడవిలోనుండి సరుకులు ఊరేగింపుగా తీసుకువచ్చి పందిరిమీదా వేస్తారు. ఆకరిరోజు అగ్నిగుండం తొక్కడంలాంటి ప్రధాన ఘటాలు ఆకర్షణీయంగా నిలుస్తాయి. అనంతరం భక్తులు మొక్కులు తీరుస్తారు. ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిషోర్, ఈసం రాజారవు, బాలరాజు, కృష్ణ, శ్రీను, హరినాథ్, సీతరాములు, శివ, ఈసం పొట్టి, రాజులు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గోని కొలుపుని విజయవంతంగా నిర్వహించారు.



# జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా శ్రామికరత్న అవార్డుల ప్రధానోత్సవం

**- పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు**

*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రామికశక్తి పలువురికి శ్రామికరత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పాల్గొని అవార్డులను ప్రధానం చేశారు. నా కార్మిక సోదరుల మధ్య ఈ కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని శక్తులు మళ్లీ 12 గంటల పని దినాన్ని తీసుకొచ్చే కుట్రలు పన్నుతున్నారని, అటువంటి కుట్రలను తిప్పికొట్టడానికి కార్మిక సోదరులతో కలిసి ఎంతటి పోరాటమైనా చేస్తామన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనతోనే ఆగకుండా రాష్ట్ర ప్రగతిని సహితం ఉద్యమంలా కొనసాగిస్తున్నారని, కేసీఆర్ నాయకత్వంలోని మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతం ప్రముఖం, మలిదశ ఉద్యమానికి




ఊపిరిపోసిందని అన్నారు. జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నా జన్మస్థలమైన కొత్తగడెం నుంచి ఎంతో పొందిన, ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే లక్ష్యంతోనే జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సేవలు అందినస్తున్నావున్నారం. కొత్తగూడెం మహిళా శక్తి, యువశక్తి, నేడు శ్రామికశక్తితో కొత్తగూడెం రూపురేఖలు మార్చడానికి మందడుగు పడదని, ఇదే ఉత్సాహంతో మనం కలలు కనే కొత్త కొత్తగూడెంను నిర్మించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తోట మల్లేష్, కేవీ రామారావు, తుమ్మల శ్రీనివాస్, జగడం కిరణ్, అర్షద్, నాగరాజు, సంపత్, సింధు తపస్వీ, కృష్ణ, వీరబాబు, నాగేశ్వరరావు, ఎండీ షరీఫ్‌లు పాల్గొన్నారు.



## విప్లవ భావాలలో శ్రీశ్రీ ఎప్పుడూ జీవించే ఉంటారు

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

విప్లవ భావాలలో శ్రీశ్రీ ఎప్పుడు జీవించే ఉంటారని, సమాజం కోసం జీవించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ప్రముఖ విప్లవ కవి, ప్రజాకవి శ్రీశ్రీ 113వ జయంతి ప్రజానాట్యమండలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో బండారు రవికుమార్ మాట్లాడుతూ.. తెలుగు మాటలను సులభంగా అర్థం అయ్యే పద్ధతుల్లో కవిత్వాన్ని ప్రజలకు అందించిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. శ్రమ జీవుల యొక్క శ్రమని పరికరాలను ఉపయోగించే పద్ధతిని, దోపిడికి గురయ్యే కార్మికుల జీవన పరిస్థితులను శ్రీశ్రీ తన కవిత్వం ద్వారా తెలియచెప్పారని అన్నారు. కార్మికులను, కర్షకులను దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారి పద్ధతిని తన కవిత్వం రూపంలో తెలియచెప్పి మహా ప్రస్థానం శ్రామిక ఉద్యమానికి విప్లవ దివిటీ అని అన్నారు. కల కల కోసం కాదు కళ ప్రజల కోసం అని నినాదంతో పనిచేస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు సమాజం కోసం తమ సొంత పనులను సైతం మానుకొని పనిచేయటం ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గౌతమి, పట్టణ నాయకులు గడ్డం స్వామి, జి.అశోక్, కళాకారులు హస్మిత, అశ్విత తదితరులు పాల్గొన్నారు.

## కాపు కృష్ణకు శ్రమశక్తి అవార్డు

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీబీజీకేఎస్‌లో నా సుధీర్ఘ సేవలను కార్మికుల మీద ఉన్న ప్రేమాభిమానాలను గుర్తించి మేడే ఫస్ట్ సందర్భంగా నాకు శ్రమశక్తి అవార్డును ఇవ్వనున్నారని టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ అవార్డు ప్రధానం చేయనున్నారని, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యలతో పాటు తనకు సపోర్టు చేసిన అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు డయల్ యువర్ ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ప్రతీ నెలా ఒకటో తేదీన జరగాల్సిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని సాంకేతిక కారణాల వల్ల మంగళవారం 2వ తేదీన ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నట్లు పోలీస్ పీఆర్వో ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# బస్సును ఢీ కొట్టిన బొగ్గు టిప్పర్

- పల్టీ కొట్టిన బస్సు
- పదిమందికి తీవ్ర గాయాలు
- 15 మందికి స్వల్పగాయాలు
- కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు





*చుంచుపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

మండలంలోని రుద్రంపూర్ జీఎం కార్యాలయం సమీపంలోని ఆర్‌సీహెచ్‌పీ ఆనందఖని క్రాస్‌రోడ్ వద్ద నేషనల్ హైవే పై ఆర్టీసీ బస్సును బొగ్గు టిప్పర్ ఢీ కొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసులు, ప్రయాణీకుల కథనం ప్రకారం ఉన్నాయి... కొత్తగూడెం నుంచి హైవే రోడ్డుపై గుంటూరుకు వెళ్తున్న టీఎస్ 04 యూఏ 7576 నంబర్ గల ఆర్టీసీ బస్సును ఆనందఖని ఆర్‌సీహెచ్‌పీ క్రాస్‌రోడ్ నుంచి టీఎస్ 19 టీ 5688 నంబర్ గల టిప్పర్ అతివేగంగా హైవే రోడ్డుపై ప్రయాణం చేస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొనగా బస్సు హైవేపై పల్టీ కొట్టి పడిపోయింది. దీంతో బస్సు డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న 50 మంది ప్రయాణీకులకు రెప్పపాటులో ఒక్కసారిగా ఏం జరిగిందో ఏంటో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. బస్సులో ప్రయాణిసునతన్న వారు ఒక్కసారిగా పెడబబ్బులతో, అరుపులతో కేకలతో పెద్ద పెదనద రోధనలతో ఆ ప్రాంతం మారుమోగింది. బస్సులో 50 మంది ప్రయాణిస్తుండగా 25 మంది ప్రయాణీకులకు, పిల్లలకు, మహిళలకు, పురుషులకు గాయాలు అవడంతో ప్రయాణీకులు వెంటనే 108, 100కు సమాచారం ఇచ్చారు. 108 వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని బస్సులో ప్రయాణిస్తున్న వారిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానాకు తరలించగా, పది మందికి తీవ్ర గాయాలు అయినట్లు, 15 మందికి స్వల్ప గాయాలు అయినట్లు తెలుస్తోంది. అదృష్టవశాత్తు ఎవరికీ ప్రాణహాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డుపై పల్టీ కొట్టిన బస్సును వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్రేన్ సాయంతో రోడ్డు మధ్యలో ఉన్న తీసివేసి రోడ్డును క్లియర్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఆర్టీసీ డ్రైవర్, ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మోడీ మన్కీబాత్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

*చుంచుపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టిన మన్కీ బాత్ కార్యక్రమం చారిత్రాత్మకం అని బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా మీడియా సెల్ కో ఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్ అన్నారు. వందవ ఎపిసోడ్ కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 207 పోలింగ్ బూత్‌లో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బైరి నిర్మల నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీక్షించారు. దేశ అభివృద్ధిలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలనే లక్ష్యంతో 2014 అక్టోబర్ 3 విజయదశమి రోజు ప్రధాని మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతీ నెలా చివరి ఆదివారం నిర్వహించడం జరుగుతుందని, దేశ వ్యాప్తంగా మన్కీ బాత్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు దేశ ప్రజల శక్తి సామర్థ్యాలు, సాహసం, సౌర్యం, ఆత్మ విశ్వాసం, స్ఫూర్తిదాయక గాథలు గురించి చర్చిస్తూనే సమస్యల పరిష్కారం చేస్తున్నారన్నారు. నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, సంతోష్, అనంతలక్ష్మీ, అశ్వని, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆదేశాలతో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

*పాల్వంచ, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*



నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంలో మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, హమాలీ యూనియన్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. పాల్వచం కేఎస్‌పీ రోడ్‌లోని నటరాజ్ సెంటర్ వద్ద హమాలీ సంఘం ఆధ్వర్యంలో, సబ్ స్టేషన్ ఎదురుగా మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పతాకావిష్కరణలు ఎమ్మెల్యే వనమా చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పట్టణ అద్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బేతంశెట్టి విజయ్, దారా చిరంజీవి, బొందిల రాంబాబు, సిరాజ్, కస్వరాజ్, గంపురి సతీష్, పాల్గొన్నారు.

# మాయావతి తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయండి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*పాల్వంచ, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*



మే నెల 7వ తేదీన హైదాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రసాద్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బెహెన్ మాయావతి తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పాల్వంచలోని బీఎస్పీ కార్యాలయంలో ఆయన మాయావతి పర్యటన గోడ పత్రికలను ఆవిష్కరించారు. 3 కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కోసం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి లోక్‌సభలో తెలంగాణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు మొట్టమొదటిగా 36 మంది ఎంపీల మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. 1300 మంది అమరుల త్యాగాలతో ఏర్పడనడ తెలంగాణలో ఇప్పుడు కేసీఆర్ కుటుంబం మాత్రమే భోగభాగ్యాలు అనుభవిస్తుందని, రాష్ట్రంలో లీకులు, స్కాంలు అవినీతి మోసాలతో విసిగి వేసారిన తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించేందుకు మాయావతి వస్తున్నారని, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు మేధావులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి, గుంజ సరోజ, వల్లపు రమణ తదితరులు పాల్గొన్నారు.




## మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి

*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*



టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. రామవరంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేస్తారని, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకఉలు పాలొనగని విజయవంతం చేయాలని కోరారు. కూసన వీరభద్రం, కుమారస్వామి, గుండా రాయలింగు, మోహన్‌రెడినడ, జల్లి కిరణ్, గౌస్, మహ్మద్ సత్తార్‌పాషాలు పాల్గొన్నారు.

## టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా కనుకుంట్ల

- నియామక ఉత్తర్వులు జారీ చేసిన టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా కనుకుంట్ల కుమార్‌ను తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు. ఈ మేరకు ఆదివారం ఆయన నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన కనుకుంట్ల కుమార్ మున్సిపల్ కౌన్సిలర్‌గా గతంలో ఎన్నికయ్యారు. సీపీఐ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. గతేడాది తెలుగుదేశం పార్టీలో చేరిన కుమార్‌కు తాజాగా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బాధ్యతలను కాసాని జ్ఞానేశ్వర్ అప్పగించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా వాసవీ అమ్మవారి జయంతి వేడుకలు

- అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

*పాల్వంచ, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బొల్లోరుగూడెంలోని లలిత కామేశ్వరి ఆలయంలో దేవ పండితులు సాయి చైతన్య చార్యులుచే అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అమ్మవారి గీతాలతో కోలాట ప్రదర్శన, అమ్మవారికి పంచామృతాభిషేకం, ఆర్యవైశ్యులు ఆడబిడ్డ అయిన వాసవీ మాత అమ్మవారికి ప్రత్యేకంగా వడి బియనయం కూడా సమర్పించారు. కుంకుమార్చనలు, వాసవీ మాత పారాయణం కొనిన వందల వాసవీ సేవాదళ్ మహిళా భక్తులచే అత్యంత వైభవపేతంగా జరిగిన ఈ కార్యక్రమం అనంతరం తీర్థప్రసాద నైవేద్యం , అన్నప్రసాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, గిరిధర్, మాలే రాజేష్, డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, కోలాటం శ్రీలక్ష్మీ, కల్పన, అనిత, వాసవీ వనిత క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.




## స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు తరలివెళ్ళిన కార్యకర్తలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షుడు డా.విశారధన్‌మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు దుమ్ముగూడెం మండలం నుండి దళిత శక్తి ప్రోగ్రాం కార్యకర్తలకు భారీగా తరలి వెళ్ళారు. హైద్రాబాద్‌లోని ఎల్.బీ.నగర్ స్టేడియం వద్ద జరగనున్న పాదయాత్ర ముగింపు సభకు దళిత శక్తి జెండాను ఊపి కార్యకర్తలు బయలుదేరారు. రాష్ట్రంలో దొరల పాలన పోయి బహుజనుల పాలన రావాలనే లక్ష్యంగా విషారధన్ మహారాజ్ ఈ పాదయాత్రను చేపట్టారని ఈ సందర్భంగా ఆ పార్టీ కో.ఆర్డినేటర్ చంటి మహారాజ్, క్రాంతి మహారాజ్, నర్సింహా, నాగరాజు, రమేష్, శ్రీనులు తెలిపారు.

## గోండ్వానా గర్జన మహాసభలను జయప్రదం చేయండి -జీఎస్‌పీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం సుందరయ్య నగర్ కాలనీలో ఆదివారం జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం నారాయణ అధ్యక్షతన సమావేశంలో జీఎస్పి రాష్ట్ర కన్వీనర్ సొందె వీరయ్య మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ 24, 25, 26వ తేదీలలో భద్రాచలంలో గోండ్వానా మహాసభలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 1996 పార్లమెంటు చట్టం గౌరవిస్తూ రాఊష ప్రభుత్వము జీవో నెంబర్ 45ను జారీ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలో జరిగే గోండ్వానా మమాసభలో అలనాటి రిటైర్డ్ ఐఏఎస్ బీడీ శర్మ, కే.బాలగోపాల్, మానవ హక్కుల వేదిక కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.జనార్ధన్‌రావు, ఆలోచన విధానంపై చర్చించి తీర్మానాలు ప్రభుత్వానికి సమర్పిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముక్తి జనార్ధన్‌రావు, పాయం సన్యాసి కోర్సం కేశ్వరరావు, పూనెం కృష్ణ దొర, కొమరం భద్రమ్మ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సీఎం కేసీఆర్ తొలి సంతకం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయం ఆరో అంతస్తులోని తన ఛాంబర్‌లో సీఎం కేసీఆర్ ఆశీనులవ్వగానే కీలక దస్త్రంపై కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై కేసీఆర్ మొదటి సంతకం చేసి, ఆ ఉద్యోగుల్లో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం భద్రాచలం జూనియర్ కాలేజీలో కాంట్రక్ట్ లెక్చరర్స్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం లెక్చరర్స్ అందరికీ స్వీట్ తినిపించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రంధాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, బిఆర్ఎస్‌వి భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జ్ బషీర్ జూనియర్ కాలేజ్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దింపడానికి మైనార్టీలు పూనుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య**

**-జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సన్నాహక సమావేశం**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ అధ్యక్షతన జిల్లా మండల పట్టణ మైనార్టీ కమిటీకి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా భద్రాచలం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీ జిల్లా, మండల, పట్టణ కమిటీలను ఉద్దేశించి నేడు దేశంలో, రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతున్నది, మన పదిహేను మంది ప్రధాన మంత్రుల ఖర్చు చేయలేనంత డబ్బును అప్పురూపంలో 100% దేశంలో మన రాష్ట్రంలో అప్పుల్లో మునిగిపోయేటట్లు చేసిన మోడీ, కేసీఆర్‌లను గద్దె దింపటానికి ముఖ్యంగా మైనార్టీలు పూనుకోవాలని, మొన్నటికి మొన్న మన రాష్ట్రానికి అమిత్షా వచ్చి ముస్లిం రిజర్వేషన్‌నే లేకుండా చేస్తా అన్నట్టువంటి మాటలు దాష్టికానికి ప్రతిబింబంలో కనిపిస్తున్నాయని, కాబట్టి వీటన్నిటి మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటం చేయడానికి మైనార్టీలు పటిష్టం కావాలని, మైనార్టీలు ముందు ముందు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయాలని, గతంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మైనార్టీలకు 12% రిజర్వేషన్ కల్పిస్తామని భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి.కరీంపాషా, భద్రాచలం పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబాజీ, పినపాక నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు బషీర్, బూర్గంపహాడ్ మండలం మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు నయీమ్, మణుగూరు మండల అధ్యక్షుడు లతీఫ్, అశ్వరావుపేట మండల అధ్యక్షుడు బాబా, ఇల్లందు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు వసూద్, అహ్మద్, మోసిస్, సర్వర్, ఇక్బాల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవం

**-అన్నసంతర్పణ నిర్వహించిన ఆలయ కమిటీ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీ గోవిందమాంబా సమేత శ్రీ ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయములో స్థానిక మండల విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 330వ ఆరాధనా మహోత్సవ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ.. స్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి అయిన రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కాలజ్ఞానాన్ని తెలియజేసిన కలియుగ దైవము శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని కమిటీ వారు అన్నారు. వచ్చిన భక్తులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయల కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైయ్యారు. ఈ క్రమంలో స్వామివారి భక్తులు కనసాని రామాచారి విమల దంపతులు స్వామివారికి వింధ్యా మరలు సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు కోటేశ్వరాచారి వారి కుటుంబం ఆయు రారోగ్యాలతో ఉండాలని, వేదమం త్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనసాని కృష్ణమాచారి, విశ్వబ్రహ్మణ కమిటీ వీర భద్రా చారి, కందుకూరి శ్రీనివాసాచారి, డాక్టర్ లక్కోజు విష్ణువర్ధన్, యాలబాక వినోద్, గ్రామ విశ్వబ్రహ్మణులు, కుటుంబాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీ యువత సన్మార్గంలో నడవాలి

**-మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజాచైతన్య అవగాహన సదస్సు**

**-మారుమూల గొత్తికోయ గ్రామాలలో సదస్సులో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ, కొత్తగూడెం ఓఎస్‌డీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆదివాసీ యువత సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని మావోయిస్టులు పాల్పడుతున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలపై ఏజెన్సీలోని ఆదివాసీలు అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, కొత్తగూడెం ఓఎస్‌డీ సాయిమనోహర్‌లు తెలిపారు. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలపై దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన ములకనాపల్లి గొత్తికోయగుంపులో దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాచైతన్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ఏఎస్పీ, కొత్తగూడెం ఓఎస్‌డీ, సీఆర్‌పీఎఫ్ ఏ-141, బెటాలియన్ బీఎస్పీ రేవతిలు పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ .. గొత్తికోయ, గిరిజన అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి మావోయిస్టులు నిర్వహించే కార్యక్రమాలు ఆటంకంగా ఉన్నాయని, మావోయిస్టులు, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడుతూ అభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నారని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం పోలీసు శాఖ గొత్తికోయల, గిరిజనుల అబివృద్ధి కోసం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, ఆదివాసీ యువత సన్మార్గంలో నడిచేలా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వారు గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ యువతకు, ఆదివాసీ గొత్తికోయ యువతకు క్రీడాసామాగ్రిని పోలీసు ఉన్నతాధికారుల చేతులమీదుగా అందించారు. అనంతరం గొత్తికోయలతో కలిసి పోలీసు ఉన్నతాధికారులు, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ అధికారులు వారితో కలిసి సహపంచి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది ఏ-141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జేఇఇ మెయిన్స్ ఫలితాలలో అగ్రగామిన నిలిచిన శ్రీ చైతన్య

ఖమ్మం విద్యా విభాగం, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త):

2023-2024 విద్యాసంవత్సరానికి గాను శనివారం విడుదలైన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జేఇఇ మెయిన్స్ ఫలితాలలో ఖమ్మం శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా 16వ ర్యాంకులతో అగ్రగామిన నిలిచిందని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో 16వ ర్యాంకులతో పాటు పాటు 70, 78, 79, 104, 129, 149, 258, 275, 297, 370, 431, 496, 556, 598, 610, 665, 718, 785,854,892,948 మొదలగు వరుస ర్యాంకులతో 100 లోపు 1000 లోపు ర్యాంకులను వివిధ కేటగిరిలల ర్యాంకులు సాధించి విజయకేతం ఎగురవేశారని 129, 149, 258, 275, 297, 370, 431, 496, 556, 598, 610, 665, 718785, 854,892,948 మొదలగు వరుస ర్యాంకులతో 100 లోపు 1000 లోపు ర్యాంకులను వివిధ కేటగిరిలల ర్యాంకులు సాధించి విజయకేతం ఎగురవేశారని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. వీటితో పాటు 99 పర్సంటెల్ పైన 21 మంది, 98 పర్సంటెల్ పైన 38 మంది, 97 పర్సంటల్ 52 మంది, 96 పర్సంటల్ పైన 70 మంది, 90 పర్సంటల్ పైన 108 మంది విద్యార్థులతో పాటు ఆల్ ఇండియా స్థాయిలో 100 లోపు 22 ర్యాంకులు, 2000 వేల లోపు 35 ర్యాంకులు, 5000 వేల లోపు 76 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపకులచే శిక్షణ అందించి అత్యుత్తమ ఫలితాలను సునాయాసనంగా సాధించడం సాధ్యమైందని విద్యార్థులను కొనియాడుతూ అభినందించారు. విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ మారుతున్నా విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికలను తయారు చేసి ప్రతిష్టాత్మకమైన పోటీలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టర్ బి. సాయి గీతిక, డిజిఎం సిహెచ్. చేతన్, మాథుర్, అకడమిక్ డీన్. ఎన్.ఆర్. ఎస్.డి వర్మ, ఎజిఎంలు సీహెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్,జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృంధం అభినందించారు.






## వికాస వేదిక ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీకు ఘననివాళి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఖమ్మం నగర శివారులోని శ్రీశ్రీ విగ్రహానికి విసా వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవులు, రచయితలు పూలమాలలతో ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణ మాట్లాడుతూ .. శ్రీశ్రీ సాహిత్యం చైతన్యం స్ఫూర్తి రగిలించేదిగా ఉండి సమాజానికి మార్గదర్శికంగా ఉందని అన్నారు. సమసమాజ స్థాపనకు విప్లవ బీజాలు నాటిన తన సాహిత్యం నేటి తరానికి స్ఫూర్తి అని ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ అన్నారు. నామవరపు కాంతేశ్వరరావు, రేళ్ళ శ్రీనివాస్, మలిశెట్టి కృష్ణమూర్తి, నల్ల కృష్ణ, భారతి శ్రీనివాస్, శైలజా శ్రీనివాస్, కొత్త శంకర్‌రెడ్డి, తమ స్వీయ కవితలు పాడి ఆలపించారు. ఈ కార్యక్రమంలో చిన్న హుస్సేన్, జయవాసు, గరిదేపల్లి శోభనాద్రి, వీరభద్రం, పుల్లయ్య, గుమ్మడి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాటి కాపరులకు ఆర్థిక సహాయం

ఖమ్మం, ఏప్రిల్ 30,(ప్రభాతవార్త):

ఖమ్మం నగరంలోని వైకుంఠ దామాలలో కాటి కాపరి జాంబవంతుడు సొసైటీ ఆధ్వర్యంలో శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న కాటికాపరుల సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు కు 30వ డివిజన్ కార్పొరేట్ ముక్కల కమల తనయుడు రాజేష్ వారి స్వగృహంలో ఆదివారం రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ శవాలకు దహన సంస్కరణలు నిర్వహించే నిరుపేద కాటి కాపరులు వారి కష్టార్జితంతో కొంత మేర వృద్ధులకు, అనాధలకు అన్నదానం, పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగా



తాతా ముక్కల రామయ్య జ్ఞాపకార్థం వారి సేవను గుర్తించి రూ. 10 వేలు వితరణ చేసినట్లు తెలిపారు.అదే విధంగా కాటి కాపరులు ఎన్నో ఏళ్లుగా అద్దె ఎళ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సుదీర్ఘకాల సమస్య అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వివి. గౌతమ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ మా సేవను గుర్తించి ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నగర మేయర్ పునుకొలున నీరజ, మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్‌లు స్పందించి మా సొసైటీ సభ్యులు డబుల్ బెడన రూమ్ ఇండ్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంది వేణు, గట్టికొంకడక చుక్కయ్య, పడిశాల వీరస్వామి, ఏపూరి తరుణ్, కె. సైదులు, కాశయ్యలు పాల్గొన్నారు.

## విస్తృతంగా ప్రధానమంత్రి 100వ ఎపిసోడ్ మన్‌కీబాద్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు 53వ డివిజన్ ప్రజలతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 100వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజలకు లైవ్‌గా ఓటీ స్టాల్‌లో చూపిస్తూ జిల్లా అధికార ప్రతినిధి వెంకనారాయణయాదవ్ ఓ సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారతదేశానికి స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రజల తోటి స్వయంగా, నేరుగా ఒక ప్రధానం మాట్లాడాలని ఆలోచన ఏ ప్రభుత్వానికి రాప్పటికి, గొప్ప ఆలోచన, ధృఢ సంకల్పంతోటి, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల వద్దకు పాలన, ప్రజలే నా దేశ రక్షణ, ఈ ప్రజలలో నేను మమేకమై స్వయంగా నా గొంతుకను వినిపించాలని, ఒక ధృఢ నిశ్చయంతో, ధృఢ సంకల్పంతో, మేధాశక్తితో ఏర్పాటు చేసిన విజయ సంకల్పంతో ఈ రోజు వెలువడిన 100వ ఎపిసోడ్ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్రమోడీ యొక్క ప్రశంసాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకట నారాయణయాదవ్, డివిజన్ ప్రజలు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు తదితులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వివాహ మహిళ మృతి

- భర్తే చంపి ఆత్మహత్యగా సృష్టించాడని పోలీసులకు తల్లి ఫిర్యాదు
- పరారీలో భర్త

చండ్రుగొండ, ఏప్రిల్ 30 - (ప్రభాతవార్త):

అనుమానం పెనుభూతంగా మారింది... కట్టుకున్న భార్యనే కడతేర్చే స్థాయికి తీసుకుపోయింది... కట్టుకున్న వాడే కాలయముడు అయినాడు... చివరి వరికి కలిసిమెలిసి ఉంటామని ప్రేమించి పెళ్లి చేసుకున్న కసాయి భర్త చేతిలో హత్యకు గురైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో కుక్కమూడి శ్రావణి (23) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. మృతురాలికి మూడు సంవత్సరాల పాపతో పాటు బాబు , భర్త కుక్కముడి దివ్యతేజ్‌కుమార్ ఉన్నారు. గత నాలుగు



సంవత్సరాల క్రితం దివ్య తేజ్ కుమార్ తన ఇంటి పక్కనే ఉన్న శ్రావణిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొంత కాలంగా వారి కాపురం మంచిగానే ఉన్నా తర్వాత నిజ రూపం బయటికి వచ్చింది. గొడవలలోనే సంసారాన్ని నెట్టుకొనూనత మూడు సంవత్సరాల అమ్మాయితో పాటు మా ఒక అబ్బాయి ఇదనదరు పిల్లలకు జన్మనిచ్చారు. తరచూ అనుమానిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు శ్రావణి తల్లికి పలుమార్లు తెలిపినా... భరనతపై పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినా సర్ది చెప్పి మరలా భర్త వదనదకే పంపించేయడంతో ఆదివారం మద్యాహ్నం రెండు గంటల సమయంలో భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగి శ్రావణిని తన పిల్లల ముందే చితకబాదినట్లు ఆ చిన్నారి తెలపడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ఘర్షణలో ఏం జరిగిందో ఏమీ తెలియదు కానీ శ్రావణి మాత్రం ఫ్యాన్‌కు వేలాడుతూ మృతి చెందినట్లు చుట్టుపక్కల వారు చూడటంతో అప్పటికే భరనత పరారయ్యాడు. భర్త కుటుంబ సభ్యులు ఫ్యాన్‌కు వేలాడుతున్న శ్రావణిని కిందికి దించి పడుకోబెట్టినట్లు తెలుస్తుంది. పక్కనే ఉన్న శ్రావణి తల్లి రాధ వచ్చి విగత జీవిగా పడి ఉన్న తన బిడ్డను చూసి బోరున విలపించింది. తన బిడ్డను చంపి ఉరేసుకొని ఆత్మహత్యగా చిత్రీకరిస్తారా అంటూ బోరున విలపించింది. మృతురాలి భర్తతో పాటు మరో ఆరుగురిపై మృతురాలి తల్లి రాధా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## సచివాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రముఖులు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో జరిగిన నూతన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాల య ప్రారంభోత్స వంలో ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బుచ్చు విజయ్‌కుమార్, ఎన్టీవోస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆరెజేసీ కృష్ణ, నందగిరి, శ్రీనివాస్, తాజుద్దీన్, పాల్గొన్నారు.

# అంకిత భావానికి ఏడాది పూర్తి

- శాంతిభద్రతల పరిరక్షణే నా కర్తవ్యం...
- పాల్వంచ పట్టణంలో ఫ్రెండ్లీ పోలీసింగ్
- కఠిన నిబంధనలు అమలు
- సమర్థవంతంగా పనిచేసి అధికారుల ప్రశంసలు
- ప్రజల మన్ననలు పొందుతున్న ఎస్సై
- ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న ఎస్సై నరేష్



*పాల్వంచ, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

శాంతిభద్రతల పరిరక్షణ కోసం లాఠీ పట్టుకొని బాధ్యతలు చేపట్టామని... అల్లర్లు గొడవలు జరగకుండా... ప్రజలకు, వారి ఆస్తులకు ఎలాంటి భంగం కలగకుండా ఉండేందుకు... ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఖాకీలు నిరంతరం శ్రమిస్తూనే ఉంటా... తన పరిధిలో ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా... 24/7 అందుబాటులో ఉంటా... అందరూ నా వాళ్లే... ధర్మో రక్షతి రక్షితః అనే నినాదంతో బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొని అందరి మన్నలు అందుకుంటున్నారు పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్. తన పరిధిలో ఎవరికి అన్యాయం జరిగినా ఆయన ఊరుకోరు. 24 గంటలు ఆన్ డ్యూటీలో ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు తామున్నామంటూ భరోసాను కల్పిస్తున్నారు. చట్టాన్ని, న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడేందుకు నిరంతరం పాటుపడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం కఠిన నిబంధనలు అమలు చేస్తూ అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. పాల్వంచ పట్టణంలో రాత్రి వేళల్లో ఎవరూ బయటికి రావొద్దని, రాత్రి 10.30 గంటల తరువాత ఎలాంటి వ్యాపారాలు చేయొద్దని, ఇద్దరు ముగ్గురు ఎక్కడ కూడుకున్నా వారిపై చర్యలు ఉంటాయని, అనవసరంగా రోడ్లపై తిరిగే వారిపై చర్యలు ఉంటాయని నిబంధనలు జారీ చేయడంతో పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చెప్పిన విధంగానే అమలు చేసి అమలు జరిగేలా చూస్తున్నారు. అదే విధంగా గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు పాల్వంచ పట్టణంలో ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ఆయన తన కారు దిగి రోడ్డుపైకి వచ్చి పరిశీలించారు. నీటి ప్రవాహంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఆయన హుటాహుటిన అప్రమత్తమై ట్రాఫిక్ నిలిచిపోకుండా ఆయన ట్రాఫిక్‌ను నియంత్రించారు. భారీ వర్షంలో సైతం గొడుగు వేసుకొని ఆయన అందించిన సేవలు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు ఎస్సైని జిల్లా ఎస్పీ వినీత్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని కూడా అందించారు. ఆయన సేవలను కొనియాడారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు తమ మాటల్లో 'వార్త' ప్రతినిధితో పంచుకున్నారు..

**- వ్యాపారస్తులంతా పోలీసులకు సహకరిస్తాం :**

**చలువాది ప్రకాష్, వర్తక సంఘం కన్వీనర్, పాల్వంచ**



పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలో గొడవలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా రాత్రి 10.30 గంటలు దాటిన తరువాత ఎలాంటి వ్యాపారాలు చేయొద్దని పోలీసులు చెప్పిన విధంగానే పాల్వంచలోని వ్యాపారులంతా కట్టుబడి ఉంటాం. పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తున్నాం. ఎస్సై నరేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మంచి మార్పు తీసుకొచ్చారు. పట్టణంలో అల్లర్లు, గొడవలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిబంధనలు విధించారు. దీంతో కొంత మేరకు అల్లర్లు తగ్గాయి.

**- చాలా వరకు అల్లర్లు తగ్గాయి :**

**రమేష్ రాథోడ్, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు**



శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎస్సై నరేష్ తీసుకుంటున్న నిర్ణయాలతో పాల్వంచ పట్టణంలో చాలా వరకు అల్లర్లు తగ్గాయి. రాత్రి సమయంలో యువత మద్యం మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియకుండా ప్రవర్తిస్తున్నారు. ఒంటరిపై బైక్‌లపై వెళ్లే వారితో గొడవలు పెట్టుకొని దాడికి పాల్పడుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా బాగుంది. పట్టణఎస్సై నరేష్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్నారు. ఏడాదిలోనే ఇంత మంది మార్పు తీసుకొచ్చారు.

**- పట్టణ ఎస్సైకి అభినందనలు :**

**జి.రాములు, టీఎస్‌టీడబ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



పారి శ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలో ఎస్సై నరేష్ తీసుకుంటున్న నిర్ణయాలు బాగున్నాయి. ఆయన బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన మరింత మార్పు తీసుకొస్తారని నమ్మకం ఉంది. ఇలాంటి డైనమిక్ ఎస్సై పట్టణానికి రావడం ఆనందంగా ఉంది.

**- ఫ్రెండ్లీ పోలీసింగ్ బాగుంది :**

**కోలాటం కళాకారిణి బేరా శ్రీలక్ష్మీ, పాల్వంచ**



పట్టణంలో అల్లర్లు, గొడవలు, దాడులు, హత్యలు జరగకుండా ఉండేందుకు పోలీసులు రాత్రి సమయంలో తీసుకున్న నిర్ణయం బాగుంది. ఇందుకు కారణం పట్టణ ఎస్సై నరేష్. ఆయన తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలకు మేలు చేస్తుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల ముందుకు వస్తున్నారు. ఇంత వరకు ఇలాంటి ఎస్సైని చూడలేదు. ఆయన మంచి మంచి నిర్ణయాలు తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పాటును అందిస్తున్నారు.

**- చాలా ధైర్యంగా ఉంది :**

**పెండ్యాల రోజాలక్ష్మీ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు**



పాల్వంచ పట్టణ ఎస్సైగా నరేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత లా అండ్ ఆర్డర్‌ను మరింత కంట్రోల్ చేశారు. అల్లర్లు, గొడవలు చాలా వరకు తగ్గాయి. ఇప్పుడు చాలా ధైర్యంగా ఉంది. ఒంటరిగా ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బంది పడే వాళ్లం. ఇప్పుడు అలా ఏం లేదు. మహిళలకు ఓ సోదరుడిలా ధైర్యం చెప్తున్నారు. ఆయన వచ్చి ఏడాది కాలం పూర్తి అయిందంటే నమ్మశక్యం కావడం లేదు. ఆయన అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శణీయం.

## ప్రజల్లో స్ఫూర్తిని,ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే కార్యక్రమమే మన్ కీ బాత్

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెలా చివరి ఆదివారం రోజున మన్ కీ బాత్ పేరుతో రేడియోలో జరిపే సంభాషణల్లో ప్రజలకు స్ఫూర్తిని, ఆత్మస్థైర్యాన్ని అందించే అనేక అంశాల గురించి వివరిస్తున్నారని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు.ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని హంటర్ రోడ్‌లోని 109వ పోలింగ్ బూత్‌లోని రావు పద్మ స్వగృహం వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలతో



కలిసి చారిత్రాత్మక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ని జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మరియు నాయకులు విన్నారు.ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ దేశ ప్రజల్లో అనేక మంది మౌనంగా అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని,అంతర్జాతీయ స్థాయిలో దేశం తలెత్తుకుని గర్వంగా జీవించేలా చేస్తున్నారని ప్రధానమంత్రి మొత్తం ప్రపంచం దృష్టికి తన ప్రసంగాల ద్వారా తీసుకువస్తున్నారని ,కష్టించి, అంకితభావంతో, ప్రతిభతో పనిచేసే లక్షలాది భారతీయుల గురించి ఆయన అనేక సందర్భాల్లో గుర్తుచేశారు.భారతదేశంలోనే కాదు,విదేశీ గడ్డపై కూడా తమ మాతృభాషను కాపాడుతూ,మన సంస్కృతిని పరిరక్షిస్తున్న అనేకమంది ప్రవాస భారతీయ కృషిని కూడా ఆయన ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, కడవెరు శ్రీనివాస్, నార్మెట్ట శ్రీనివాస్, మురళీ పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను విక్షించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండం:*

మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను హన్మ కొండలోని వడ్డేపల్లిలో స్థానికులతో, కార్యకర్తలతో కలిసి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి విక్షిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం ప్రజలతో మమేకమై ఉండేందుకు ఈ మన్ కీ బాత్ ఒక వారధిలాగా ఉపయోగపడుతుంది.దేశంలోనే సామాన్యుల కష్టాలను,బాధలతో పాటు,దేశ నిర్మాణంలో అతి సామాన్యులు చేసిన కృషి గుర్తిస్తూ ప్రదాని నరేద్రమోడీ చేస్తున్న కృషిని ప్రపంచం కొనియాడుతుంది.ప్రదాని నరేంద్ర మోడీ ప్రజలతో నేరుగా మాట్టాడేందుకు చేపట్టిన మన్ కీ బాత్ ఆదివారం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది.ఈ విశిష్ట 100వ ఎపిసోడ్‌లో ఐక్యరాజ్య సమితి అధికారిని కూడా పాల్గొనడంతో మన్ కీ బాత్ ప్రపంచంలో దేశ ప్రతిష్ట పెరుగుదలకు ఇదొక నిదర్శనం.పద్మ భూషన్,పద్మ శ్రీ అవార్డులు ప్రధానం చెయ్యడంలో కూడా సమాజంలో అట్టడుగు ప్రజలను గుర్తించడంలో ప్రదాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ,చిత్తశుద్ధిని చూపింది అని అన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*రాయపర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

మే 3న మండలంలోని ఊకల్, బాలాజీతండా, కొండాపురం, గట్టికల్, పనీష్‌తండా, జగన్నాదపల్లి, దుబ్బతండా, గ్రామాల ఎంపిటిసిలు పరిధిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మునావత్‌నరసింహనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాదపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర పంచయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం ఊకల్ ఆత్మీయ సమ్మేళన సభాస్థలాన్ని బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావులతో పాటు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశినాథం, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనంతుల కృష్ణరెడ్డి, సర్పంచ్ గుడెల్లి శ్రీలత, శ్రీనివాస్, కుంచారపు హరినాథ్, రైతు కోఆర్డినేటర్ బద్దం రంగారెడ్డి, మాజీ సర్పంచ్ యాకయ్య పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీబీజీకేఎస్ నేత రంగనాథ్‌కు శ్రమశక్తి అవార్డ్

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన శ్రమ శక్తి అవార్డ్‌కు ఇల్లెందు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రంగనాథ్ ఎంపికయ్యారు. మే ఒకటిన రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మేడే ఉత్సవాలలో రాష్ట్ర కార్మికశాఖా మంత్రి సీహెచ్ మల్లారెడ్డి చేతుల మీదుగా అవార్డ్ తీసుకోనున్నారు. రంగనాథ్ వివిధ హోదాల్లో 35 ఏళ్ల నుంచి కార్మిక రంగంలో సేవలందిస్తున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో వారికి సౌకర్యాలు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఇల్లెందులో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇల్లెందు కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేటీకరణ, వేలంపాటలకు వ్యతిరేకంగా కార్మికులను కదిలించి నిరసనలు, ఆందోళనలు, సమ్మెను చేయించడంలో రంగనాథ్ ముఖ్య భూమిక పోషించారు. కేవోసీ కార్మికులకు 3 షిఫ్టులకు బస్సు సౌకర్యం, ఇల్లెందు



డిపెండెంట్స్‌ను డిప్యూటేషన్ మీద ఇక్కడే పనిచేసే విధంగా చొరవ తీసుకోవడం, వర్క్‌షాప్, ఎస్అండ్‌పీసీ కార్మికుల సౌకర్యార్థం వారికి మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటు, కౌన్సిలింగ్ ద్వారా కార్మికులకు క్వార్టర్లు ఇప్పించడం, ఎస్అండ్‌పీసీ చెక్‌పోస్టులలో ఏసీ సౌకర్యం, ఆఫీస్ స్టాఫ్, గార్డులకు పర్నీచర్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేశారు. జేకే కార్మిక వాడలలో నీటి ఎద్దడిని తగ్గించటానికి మిషన్ భగీరథ అనుసందానం, 24 గ్రౌండ్, జేకే గ్రౌండ్‌లలో ఓపెన్ జిమ్ సౌకర్యం, స్విమ్మింగ్ ఫూల్, జిమ్ పున: ప్రారంభం, కోవిడ్ సమయంలో కార్మికులకు సౌకర్యాలు కల్పించడం కోసం కృషి చేశారు. కార్మికులకు అందాల్సిన వార్మ్ కోట్స్, రెయిన్ కోట్లు సకాలంలో అందించడం, టైం బౌండ్ ప్రమోషన్ల కార్మికులకు ఇప్పించడం, జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు స్టడి మెటీరియల్, పోలీస్ ట్రైనీ అభ్యర్థులకు షూ పంపిణీ, ఔట్ సోర్సింగ్ కార్మికల నుంచి రూ.18 అక్రమ వసూలును నివారించడం, మహిళా దినోత్సవాలు నిర్వహించి మహిళా కార్మికులకు బహుమతులు అందించడం చేశారు. ఇలా అనేక హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం రంగనాథ్ చూపిన చొరవ కారణంగా ఈ అవకాశం దక్కింది. రంగనాథ్‌కు అవార్డ్ రావడం పట్ల ఇల్లెందు కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, టీబీజీకేఎస్ కల్వకుంట్ల కవిత, టీబీజీకేఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

# చెరువులను గుత్తా పట్టిన మట్టి మాఫియా

## - రోజుకు లక్షల్లో వ్యాపారం - జెసిబి ప్రోక్లెనర్లతోమట్టి తోడుడు

**ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్**

డిమాండ్‌కు తగ్గట్టుగా మట్టిదొరకపోవడంతో మట్టికొరత తీవ్రంగా ఉండటంతో మట్టి మాఫియాకు చెరువులపై తమ చూపు పడింది. దీంతో చెరువులను గుత్తాపట్టి రోజుకు లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు .ఈ వ్యాపారం చేసేవారిలో మెజార్టి అదికారపార్టీ మద్దతు దారులే. ఇరిగేషన్ శాఖ మైనింగ్ ,రెవిన్యూ శాఖల అనుమతి లేకుండానే రాత్రి పగలు అనే తేడా లేకుండా అవసరాన్నిబట్టి ఈతోలకాలు కొనసాగుతాయి. అదికారులకు ప్రతిపక్షాలకు అదికారపార్టీకి తెలిసినా ప్రత్యక్షంగా చూసినా ఏమి మాట్లాడరు. ఒక వేళ్ల అదికారులకు పిర్యాదు చేసినా ఏలాంటి ఫలితం ఉండటంలేదని అందుకే పిర్యాదు చెయ్యడంలేదని ఒక నేత తెలిపాడు. అక్రమ తోలకాలు జరిగినా ఇందులో రోజు కూలీలకు ఏలాంటి ప్రయోజనం ఉండదు





ఏలాంటి ఉపాది కూడా దొరకదు. ఈ మట్టిమాఫియా జెసిబిలను పోక్లైనర్లతో మట్టితోడి ట్రాక్టర్లు టిప్పర్లలో లోడ్ చేసి పంపుతారు. గతంలో బయ్యారం మండలంలోని దొమ్మరిదాని చెరువు నుండి ప్రోక్లైనర్‌తో టిప్పర్లలో నింపి కాంట్రాక్టర్ తోలకాలు చేస్తున్న విషయంను నేరుగా జిల్లాఅదికారికే గ్రామసర్పంచ్ ,ఉపసర్పంచ్‌లు పిర్యాదు చేసినా ఫలితం లేకపోగా తిరిగి యదావిదిగానే తోలకాలు కొనసాగిన విషయం విదితమే. ఇరిగేషన్ శాఖ కు పిర్యాదు చేస్తే అనుమతిలేదు కాని తాము ఏమిచెయ్యలేమని చేతు ఎత్తేసారు. అందుకు కారణం కూడాలేక పోలేదు సదరుకాంట్రాక్టరు అదికార పార్టీకిచెందినవాడు కావడమే కారణం. పిర్యాదు చేసింది ప్రతిపక్ష సర్పంచ్ .



అదికారపక్షంగా ఉంటే ఈ అక్రమ తోలకాలకు ఇబ్బంది ఉండదు అనే దానికి వారం రోజులుగా బయ్యారం మండలంలోని జగత్‌రావ్ పేట పరిదిలోఉన్న కారుకొండ చెరువునుండి బాలాజిపేట జిపి పరిదిలో ఉన్న సాయికుంట, వెంట్రాం పురం పరిదిలో ఉన్న రుక్కమ్మ కుంట చెరువులనుండి ఎవ్వరి అనుమతి లేకుండా మట్టితోలకాలు కొనసాగిస్తున్నారు. ఈ తోలకాలు రాత్రి పూటేమికాదు అదికారులు తమ విదుల్లో ఉన్నసమయంలోనే ఆ తోలకాలు కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్లు తాము చేపట్టిన రోడ్లకు సైడ్ మట్టి మోరీలకు,బ్రిడ్జీలకు కూడా ఈ చెరువుల మట్టినే ఉపయోగిస్తున్నారు. మరికొందరు మట్టినే వ్యాపారంగా మల్చుకుని



రోజుకు లక్షలు సంపాదిస్తున్నారు. ఈ సంపాదనలో మొత్తం ఈ మట్టిమాపియా జేబులోకే పోతాయో.. లేదంటే ఇందులో బాగస్వాములకు ఎంత ముట్ట జెబుతారో తెలియదు. కాని మట్టి లాభసాటి వ్యాపారం ఎవ్వరి నుండి కూడా ఎలాంటి వత్తిడి ఉండదు భయపడాల్సి పనిలేదు కాని అదికార పార్టీకి దగ్గరా ఉంటే చాలు. ప్రజలు కూడా ప్రశ్నించలేక ప్రేక్షలుగానే మిగిలారు.

## మేడేను కార్మిక సంఘాలు జయప్రదం చేయాలి

**మామునూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 30:**

పెట్టుబడి దారులు వ్యవస్త నుండి కార్మిక విముక్తికై చేసిన పోరాటం ప్రపంచం నలుమూలల విస్తరించి నేడే మేడే జెండా రెపరెప లాడుతూ కార్మికుల పక్షాన పోరాటానికి ఊతం ఇస్తుందని బిఎన్ఆర్‌కెవెస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేముల కొండ సంపత్ అన్నారు. కామల్ల ఐలన్న త్యాగాల పలితంగా అవతరించిన బిఎన్ఆర్‌కెవెస్ కార్మిక సంఘం కార్మికుల కోసం పోరు చేస్తూ ఎన్నో కార్మిక సంక్షమ పథకాలను సాదించిందని గుర్తు చేశారు.




## ఉద్యోగ విరమణ చేయనున్న జీఎంకు సన్మానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో జీఎం సివిల్‌గా పనిచేస్తూ ఈ నెలలో ఉద్యోగ విరమణ చేయనున్న సీహెచ్ రమేష్‌ను ఆదివారం ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం షాలేమురాజు మాట్లాడుతూ సింగరేణిలో వివిధ హోదాల్లో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని ఆయన శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, డీవైజీఎం కె.విజయ్‌భాస్కర్, ఎస్ఈ స్టోర్స్ జి.ఆనందరావు, ఎస్ఈ పర్చేజ్ దిలీప్‌కుమార్, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, పర్యావరణాధికారి ధనుంజయరెడ్డి, ఐటీ మేనేజర్ ఆర్.సుధాకర్, ప్రాజెక్ట ఇంజనీర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన చేసిన వీవోఏలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**




కనీస వేతనం ఇవ్వాలని గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏలు ఆదివారం ఇల్లెందులో బిక్షాటన చేశారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణలు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నవ్య, ప్రమీల, మోతీలాల్, పాపారావు, వసంతరావు, సుల్తానా, లీలావతి, రజిత, లత, వసంత, సునీత, సురేష్‌లు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల రక్షణకు పోరాటాలే మార్గం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

కేంద్రంలో మోదీ సర్కార్ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ, కాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్,స్కీం వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికుల హక్కుల రక్షణకై పోరాటాలే మార్గమని 137వ మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావులు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందు సీఎస్పీ రైల్వే గేటు వద్ద కోల్ ట్రాన్స్‌పోర్టు కార్మికులతో, ముకుందాపురం క్యాంపు సెంటర్లో హమాలీ కార్మికులతో నిర్వహజంచిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మేడే గోడ పత్రికల్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్‌రావు, నాయకులు తొండల సర్వయ్య, మోరే వెంకటేశ్వర్లు, పి.లక్ష్మణ్, విజయ్, చిరంజీవి, రమేష్, రాములు పాల్గొన్నారు.

## జిల్లా అర్చక సంఘం నూతన కమిటీ ఎన్నిక



*అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

ధూప, దీప, నివేదన అర్చక సంఘం భద్రాద్రి జిల్లా నూతన కమిటీని మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం జిల్లా ధూప, దీప, వేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మునగలేటిరమేష్ శర్మ, ఉపాధ్యక్షులు అనిపెద్ది యశ్వంత్ శర్మల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధూప, దీప, నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షునిగా కలిసి వెంటకదుర్గా అంజనీ కుమార్‌ను, ఉపాధ్యక్షునిగా రాజగోపాలాచార్యులును, గౌరవ సలహాదారునిగా పెనుమర్తి సత్యనారాయణ మూర్తిని, ప్రధాన కార్యదర్శిగా పురాణంకిరణ్ కుమార్ శర్మను, కోశాధికారిగా కౌతా లక్ష్మీప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు ఆమంచి సురేష్‌శర్మ, శివజానకిరామ శర్మ, పురాణందివాకర శర్మ, ఇంగువ రామకృష్ణ శర్మ, సంఘ సభ్యులు, సేవాలాల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ జయంతి వేడుకలు



*అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని వాసవీ విఘ్నేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం వాసవీ జయంతి వేడుకలనుఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వనమా గాంధీ, మండల అధ్యక్షులు దోసపాటి రాంబాబు ఆధ్వర్యంలో శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయం నుండిశ్రీ వాసవీ విఘ్నేశ్వర కళ్యాణ మండపం వరకు కోలాట భజనలతో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చిప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వాసవీ మాత కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖ శాంతులతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను మాజీ మండలాధ్యక్షులు జంగాల శ్రీనివాసరావు, వనమా శ్రీనివాసరావు, కోశాధికారి దారా ప్రదీప్, వనమా వెంకటేష్, వేముల నరేష్, గోళ్ళ ముత్తయ్య, పుల్లారావు, శంకర్రావు, ప్రభాకరరావులు పర్యవేక్షించారు.

## బాల సాహితీవేత్తగా బుచ్చిరెడ్డి

*చండూరు,30ఏప్రిల్, ప్రభావార్త:*

చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడినడ బుచ్చిరెడ్డికి బాల సాహితివేత్తగా గుర్తింపు లభించింది.ప్రపంచ తెలుగుబాల సాహితివేత్తల పరిచయాలతో కూడిన బాల సాహితి శిల్పులు సంకలన గ్రంథంలో బుచ్చిరెడ్డికి చోటు లభించినట్లు గ్రంథకర్త పైడిమర్రి రామకృష్ణ తెలిపారు. బాలసాహిత్యానికి బుచ్చిరెడ్డి చేస్తున్న కృషి నల్లగొండ జిల్లా నుంచి ఎన్నికైనట్లు తెలిపారు.గత 15సంవత్సరాలుగా 300లకు పైగా కథలు,గేయాలు, కవితలు రాశారు.గతంలో సంటి అనిల్ కుమార్ బాలసాహిత్య పురస్కారం, ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలల కథలకు కన్వీనర్‌గా వ్యవహించారు.బాలల కోసం బాల సభలు, బాల కవి సమ్మేళనాలు నిర్వహించడమేకాకుండా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసే విదంగా కథలు రాయించి ప్రోత్సహిస్తున్నారు. జబిలి బాలల మాస పత్రికకు సంపాదకమండలి సభ్యుడిగా పనిచేశారు.

## పెనుబల్లి రమేష్‌కు సత్కారం



*దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మండలానికి చెందిన న్యాయవాది పెనుబల్లి రమేష్‌ను దమ్మపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. పెనుబల్లి రమేష్ ఇటీవల గవర్నమెంట్ హైకోర్టు అసిస్టెంట్ ప్లీడర్‌గా ఎంపికైన సందర్భంగా




స్థానిక రైతువేదిక వద్ద ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సికె నాగార్జున ఆధ్వర్యంలో అతిథులతో కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, అంకత మహేశ్వరరావు, పానుగంటి సత్యం, మండల వెటర్నరీ డాక్టర్ రమేష్‌బాబు, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్ నరసింహ చార్యులు



*హాసన్ పర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30:*

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తారని రాష్ట్రపతి అవార్డు గ్రహీత పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్ నరసింహ చార్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వివిద గ్రామాలకు చెందిన పదవ తరగతి 1991 92 సంవత్సరంలో చదువు కున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్ నరసింహ చార్యులు తోటి ఉపాధ్యాయులు హాజరై ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రార్థన గీతం ఆలపించి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న మిత్ర కన్వెన్షన్‌హాల్‌లో చదువుల తల్లి సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా రామ్ నరసింహ చార్యులు మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు అన్నిరంగాల్లో రానించడం అభినందనీయం అన్నారు. జన్మనిచ్చింది తల్లిదండ్రులే అయినా విద్యార్థుల జీవి తాల్లో వెలుగులు. విజ్ఞానాన్ని నింపేది ఉపాధ్యాయులే అని తెలినారు. వారి కుటుంబ స్థితిగతులు తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తదనంతరం ప్రధాన ఉపాధ్యాయున్ని శాలువాతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రుద్రయ్య సమ్మిరెడ్డి లక్ష్మీకాంతారావు శ్రీమతి పద్మావతి నరేందర్ రెడ్డి నరసింహామూర్తి శ్రీధర్ రావు రహీం కొమురయ్య సాంబమూర్తి ఆర్గనైజర్స్ విధ్యార్థిని విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి మండల కన్వీనర్‌గా రామంచ

*వేలేరు ప్రభాతవార్త ఏప్రిల్ 30:*

మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) మండల కన్వీనర్‌గా మండలంలోని పీచర గ్రామానికి చెందిన రామంచ యేసు మాదిగను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. అలాగే మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి)ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో మండల కన్వీనర్‌గా నియమించిన పార్టీ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, జిల్లా ఇంచార్జి రాజు మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు



*దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలను మండల ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో గల వాసవిమాత ఆలయం వద్ద అమ్మవారికి విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, సామూహిక కుంకుమ పూజలు జరిపారు. అనంతరం ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, పసుమర్తి రామభద్రం, గంగిశెట్టి వెంకన్న, అత్తులూరి పురుషోత్తం, సుబ్బారావు, పసుమర్తి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



*దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990–91 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. దాదాపు 32 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ క్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. అంతే కాకుండా ఒకరి గురించి ఒకరు తెలుసుకొని భాగోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎక్కువ కాలం ఇదే స్కూల్‌లో పనిచేసే అవకాశం దొరికిందని ఈ గ్రామం మాకు స్వగ్రామంతో సమానమని అన్నారు. పూర్వ విద్యార్థులు మమ్మల్ని సత్కరించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువులు కోటం రాజు, రాజగోపాల్, రామారావు, వెంకటేశ్వరెడ్డి, రామానుజచార్యులు, వసంతరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ

*దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*




ఇటీవల చేవెళ్ళలో జరిగిన బిజెపి బహిరంగ సభలో ముస్లిం రిజర్వేషన్లపై బిజెపి నాయకులు అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దమ్మపేట మండల ముస్లిం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం దమ్మపేట ప్రధాన సెంటర్‌లో అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ దస్తగిరి మాట్లాడుతూ మతకలహాలు రెచ్చగొట్టే విధంగా అమిత్‌షా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన మైనార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.




# పంచాయతీలలో పడకేసిన పారిశుద్ధ్యం

## -కార్యదర్శుల గైర్హాజర్‌తో పనులకు ఆటంకం

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 30
సింగరేణి మండలంలో అనేక గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం పడకేసింది. గత కొంత కాలంగా పంచాయతీలలో పంచాయతీ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందకపోవడంతో కొన్ని పంచాయతీలలో పనుల నిర్వహణ మొక్కుబడిగా సాగుతుంది. దీంతో ప్రకృతివనాలు, వీదులు, ఇతర పనుల నిర్వహణ కష్టతరంగా మారింది. గత 6 నెలలుగా



పంచాయతీలకు నిదులు రాక నానా ఇబ్బందులు పడుతున్న క్రమంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పంచాయతీ కార్యదర్శులు నిరవదికసమ్మె తోడయ్యింది. వాస్తవానికి పంచాయతీలలో పనుల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తుండటంతో పర్యవేక్షణ సజావుగానే కొనసాగేది. తమ సమస్యల సాదన కోసం కార్యదర్శులు సమ్మెబాట పట్టడంతో సర్పంచ్‌లు ఏమీ చేయలేని స్తితిలో ఉన్నారు. ఒకవైపు పంచాయతీలకు నిదుల లేమి, మరోవైపు కార్యదర్శుల సమ్మెతో పంచాయతీల మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. ప్రభుత్వం పంచాయతీలకు నిదులు విడుదల చేయడంతోపాటు కార్యదర్శుల సమ్మెను పరిష్కరించగలిగితే పంచాయతీలలో పనులు కొనసాగే అవకాశం ఉంది. అసలే వేసవి కాలం, మంచినీటి ఎద్దడి,ఇతర పనుల నిర్వహణ కష్టతరంగా మారింది. ప్రబుత్వ నిర్ణయంపైనే పంచాయతీల పర్యవేక్షణ ఆదారపడి ఉంది.

# మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లుకు ఘన నివాళులు



వైరా, ఏప్రిల్30,ప్రభాతవార్త:
వైరా మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వర్లు 2వ వర్ధంతి సందర్భంగా వైరా పాత బస్టాండ్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, దార్ల రాజశేఖర్, ఫనితి సైదులు, స్టేజిపినపాక సర్పంచ్ పుల్లంరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ యూత్ నాయకులు మచ్చా రామారావు, పోలా శ్రీను, దార్ల శేఖర్, కృష్ణారావు, లగడపాటి బోసు, రాయల నారాయణరావు, దొడ్డా ప్రసాద్, మోదుగు లక్ష్మనమయ్య, కరిసె తిరుమలరావు, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, ఐలూరి మోహన్‌రెడ్డి, రేచర్ల వెంకటేష్, సంగెపు వెంకన్న, గుగులోతు ఉపేందర్, వీరంశెట్టి సీతారాములు, గరిడేపల్లి కిషోర్, లాలయ్య, చింతపల్లి బుజ్జి, సైదారాజు, బుడిగి వెంకన్న, రేమల్ల రాము, మేడిశెట్టి కృష్ణ, హనుమాన్‌నాయక్, శ్రీరాములు, నాళ్ళ రమేష్, పూరుకొండ శ్రీను, ఏదునూరి వెంకన్న, భీక్యా, తురక బాబు, దేవళ్ళ గోవిందరావు, బందారు తిరుపతిరావు, వెంకట్రావు, తురక చిన్న రాములు, తాజుద్దీన్, నంబూరు వేణు, పామర్తి వెంకన్న, ఉయ్యూరు నాగేశ్వరరావు, గుగులోతు వెంకట్, జాలాది వెంకటయ్య, దేవిశెట్టి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా పెనుగొండ





వైరా, ఏప్రిల్30,ప్రభాతవార్త:
వైరా లయన్స్‌క్లబ్ 2023-24 సంవత్సరానికి గాను క్లబ్ నూతన అధ్యక్షులుగా పెనుగొండ ఉపేందర్‌రావును, సెక్రటరీగా అబ్బూరి రమేష్, కోశాధికారిగా చింతలపూడి వెంకటేశ్వరరావులను అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జనరల్‌బాడీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో లయన్స్ ముఖ్య సభ్యుల సమక్షంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 ఎలెక్ట్ నంబూరి మధుసూదనరావు, వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుగొండ ఉపేందర్‌రావు విద్యార్థి వళోనే ఎన్ఎస్ఎస్ వాలంటరీగా, సత్యసాయి సేవా సమితి నిత్యవసర సరుకుల పంపిణీ పట్టణ కమిటీ కన్వీనర్‌గా తెలంగాణ జాగృతి మండల కన్వీనర్‌గా, నియోజకవర్గ కోకన్వీనర్‌గా వాసవి క్లబ్ జిల్లా కన్వీనర్‌గా, జిల్లాలో క్యాబినెట్ జాయింట్ సెక్రటరీగా రీజన్ సెక్రటరీగా అనేక సేవలు అందించిన పెనుగొండ ఉపేందర్‌రావును వారు అభినందించారు. క్లబ్‌కు మంచి గుర్తింపు తెచ్చేవిధంగా నూతన కమిటీ సేవా కార్యక్రమాలు చేసి జిల్లాలో నెంబర్ వన్ క్లబ్‌ను మంచి స్థానంలో ఉంచి మరిన్ని సేవలు అందించాలని వారు కోరారు. నూతన కమిటీని వైరా నియోజకవర్గ జాగృతి మహిళా కన్వీనర్ మాదినేని సునీత, కోకన్వీనర్ రాయపూడి రజిని, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొణతాలపల్లి సుజిత్, సభ్యులు తనీననరు సూర్యనారాయణ, బానోతు కృష్ణ, రాయల మనోజ్, టీచర్ రామకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి నూకల శ్రీనివాసరావు, జిల్లా మెంబర్‌షిప్ చైర్మన్ నూకల ప్రసాదరావు, ఆర్యవైశ్య సంఘం మండల మహిళా అధ్యక్షురాలు రాయల అన్నపూర్ణ, పట్టణ అధ్యక్షురాలు మిట్టపల్లి కృష్ణవేణి, మండల కమిటీ సభ్యులు నూకల అన్నపూర్ణ, క్లబ్ సెక్రటరీ కోశాధికారి రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కోదండ రామాలయం చైర్మన్ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఆర్యవైశ్య మహిళా మండల అధ్యక్షురాలు రాయల అన్నపూర్ణ, లయన్స్ సభ్యులు మరికంటి రాంగోపాల్, ఏపూరి రాజారావు, మచ్చా రామారావు, యనమద్ది శ్రీను, చావా బుచ్చయ్య, రాయల కృష్ణారావు, వై.బుచ్చిరామారావు, గజ్జల కృష్ణమూర్తి, కొల్లా రాంబాబు, చెరుకూరి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

# క్రికెట్ కిట్టులు పంపిణీ



వైరా, ఏప్రిల్30,ప్రభాతవార్త:
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు 5వ వార్డు ఇంచార్జిలు జాలాది రామకృష్ణ, రేమల్ల రాము ఆధ్వర్యంలో 5వ వార్డులోని క్రికెట్ క్రీడాకారులు క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాలాది రామకృష్ణ మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుకు రావాలని ముఖ్య ఉద్దేశనయంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలు అన్ని వార్డుల్లోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగానే ఈ రోజు వైరా మున్సిపాలిటీ 5వ వార్డు నందు క్రికెట్ క్రీడాకారుడలకు కిట్లు పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోరేమల్ల రాము, వడ్లమూడి రాజా, మంకెన సాయి, వార్డు పెద్దలు తాతా ధర్మారావు, లగడపాటి బోస్, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, పుల్లయ్య, కొల్లా సత్యం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా వాసికి ఉత్తమ అంతర్జాతీయ పర్యావరణవేత్త అవార్డులు

వైరా, ఏప్రిల్30,ప్రభాతవార్త:
మలేషియాలో సెలంగూర్‌లోని మహా విశ్వవిద్యాలయంలో యూకే ప్రోగ్రాం లింకు అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న వైరా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఆక్టర్ సూర్యదేవర నాగరాజు అగ్రికల్చర్ అండ్ ఎన్విరాన్మెంటల్ టెక్నాలజీ డవలప్‌మెంట్ సొసైటీ బెస్ట్ ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంటల్ లిస్ట్ అవార్డు 2023కు ఎంపికయ్యారు. బయోటెక్నాలజీలో డాక్టర్ సూర్య చేసిన కృషి ఫలితంగా ఏటిడిఎస్ అవార్డును కమిటీ గుర్తించింది. ఆయన అభ్యత్వాన్ని మూల్యాంకన చేసి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు సిఫార్సు చేసింది. జూన్9 నుంచి 11 వరకు షేర్ ఏ కాశ్మీర్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో క్లైమేట్ చేంజ్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్‌పై నిర్మించిన ఐదో అంతర్జాతీయ



కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డు నాగరాజుకు అందజేయనునానరు. అనేక ప్రఖ్యాత సంస్థలు సంయుక్తంగా నియమింపబడిన ఈ సదస్సులో వాతావరణ మార్పు సవాళ్ళుఉపశమనంపై పరిశోధన ప్రధాన రంగాలను కవర్ చేయడానికి వివిధ శాస్త్రీయ ట్రాకలను చర్చించడానికి గ్లోబల్ సైంటిఫిక్ కమ్యూనిటీ విధాన రూపకర్తలు నిర్వాహకులు, పరిశ్రమ ప్రతినిధులు ఇతర వాటాదారులు ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ వ్యవసాయం ప్రస్తుత సంక్షోభానికి సంబంధించిన స్పష్టమైన సమస్యలపై నిజమైన మేధోమదనానికి సమావేశం అవకాశాన్ని కల్పించింది. అవార్డు సాధించిన నాగరాజును గ్రామ సర్పంచ్ మట్టూరు ప్రసూనాంబ, ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, జిల్లా నాయకులు మోరంపూడి ప్రసాదరావు, మచ్చా బుజ్జి, మచ్చా నర్సింహారావు ప్రత్యేకంగా అభినందించారు.

# 3వ రోజుకు చేరుకున్న కార్యదర్శుల సమ్మె



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 30
సమస్యల సాధన కోసం నిరవదిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె ఆదివారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శు ్ల సంఘం జిల్లా నాయకులు తిలక్ కిషోర్ మాట్లాడుతూ 4 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ చేయాలన్నారు పంచాయతీల్లో పనిబారం అదికమైన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ పనులను కార్యదర్శులు చేసారన్నారు. రెగ్యులరైజేషన్ జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఔట్‌సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న కార్యదర్శులను రెగ్యులర చేయాలని అన్నారు. కార్యదర్శులు ఎంపిడివో కార్యాలయం ముందు వంటా వారు ్ల చేసుకుని తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, గుగులోతు సురేష్, లావణ ్య, కుమార్,రవి, చంటి, సీమశ్రీ, ప్రేమ్‌కుమార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

## సీఎం కేసీఆర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఆధునిక సౌకర్యాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయ భవన నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి తెలగాణ బిడ్డ గర్వించేలా ఆధునిక హంగులతో అద్భుతమైన నిర్మాణ రీతిలో నిర్మించిన డా. బిఆర్. అంబేద్కర్ నూతన సచివాలయ భవనాన్ని పండితుల వేధ, ఆశీర్వచనాలు, యోగాలు, హోమాలు అన్ని సాంప్రదాయ పద్దతులతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యంత వైభవంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. అనంతరం నూతన సచివాలయంలో ఏర్పాటు చేసిన టువంటి సిఎం కేసిఆర్ ప్రత్యేక చాంబర్ సిఎం కే సీఆర్ ఆశీనులవ్వగా, మధురైలో ప్రత్యేకంగా తయారు చేయించిన యాలకుల దండతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యమంత్రిని యాలకుల మాల వేసి ఘనంగా సన్మానించారు వీరితో పాటు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు హాజరై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు



తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయమైన సెక్రటరీయేట్‌కు అంబేద్కర్ పేరు పెట్టడం నేడు వైభవంగా ప్రారంభించుకోవడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని సండ్ర అన్నారు. దేశ ప్రజలందరికీ సమాన గౌరవం దక్కాలనే అంబేద్కర్ ఆలోచనను సీఎం కేసీఆర్ ప్రభుత్వ సారధ్యంలో అందిపుచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా అన్నారు.

పలువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే :

భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్. అంబేద్కర్ నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవానికి ప్రత్యేక పూజల అనంతరం వారి వారి చాంబర్‌లలో ఆశీనులైన మంత్రులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం మర్యాధ పూర్వకంగా కలికి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాన్ని అందించి ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి ఎస్.



నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్ రావు, హోంశాఖ మంత్రి మహ్మద్ అలీ, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సాంఘీక శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్, పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్మికశాఖ మంత్రి గంగుల కమలాకర్‌లను వారికి కేటాయించినటువంటి

చాంబర్‌లలో ఆశీనులవ్వగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మర్యాధపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాన్ని అందించి ఈ సందర్భంగా

ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సచివాలయ ప్రారంభోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుగగా, అనంతరం వారికి కేటాయించిన చాంబర్‌లలో మంత్రులు ఆశీనులై పలు కీలక ఫైల్స్‌పై తొలి సంతకాలు చేయడం రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి బాటలు వేయడం శుభ పరిణామమని ఎమ్మెల్యే సండ్ర అన్నారు.

# టీబీజికెఎస్ నాయకుడు గణపనేనికి "శ్రమ శక్తి అవార్డు "

## నేడు రవీంధ్ర భారతిలో అవార్డు అందుకోనున్న గణపనేని

సత్తుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో విధులు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అనుబంధ బొగ్గు గని కార్మిక సంఘం సంఘం నాయకుడు గణపనేని శ్రీనివాసరావు " శ్రమ శక్తి " అవార్డుకు ఎంపికైయ్యారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతి ఏటా రాష్ట్ర కార్మిక శాఖ కమిషన్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు మరియు కార్మికులకు ఈ



అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టులో పని చేస్తున్న గణపనేని శ్రీనివాసరావును రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ మహ్మద్ నదీమ్ గణపనేని శ్రీనివాసరావుని ఉత్తమ కార్మికుడిగా గుర్తించి శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చసి ప్రకటించారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన హైదరా బాదులోని రవీంధ్ర భారతిలో సోమవారం ఉదయం జరగనున్న మేడే వేడుకల సందర్భంగా అధికారుల చేతుల మీదుగా గణపనేని శ్రీనివాసరావుకు ఈ శ్రమ శక్తి అవార్డు ప్రధానం చేయనున్నారు. 35 ఏళ్లపాడు ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వహిస్తూ 22 ఏళ్లపాటు రాజకీయ అనుబంధ యూనియన్‌లో వివిధ హోదాల్లో పని చేస్తూ వస్తున్న గణపనేని శ్రీనివాసరావును రాష్ట్ర కార్మిక శాఖ శ్రమ శక్తి అవార్డు కింద ఎంపిక చేయడం పట్ల కార్మికులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలి

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తెలగారంలో ఆదివారం మహనీయుల విగ్రహాల ముందు నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితబంధులో ఎమ్మెల్యేల అవినీతి మీద ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ పోరాటం చేస్తుందన్నారు. దళితబంధులో లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వచ్చే ఎన్నికల్లో వారిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడి చందర్‌రావు, తాటి ముత్తయ్య, నరేష్, మహేంద్ర, సాయి, లీలా, ప్రసాద్, అభి, ప్రకాష్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఇంటి గోడను ఢీకొట్టిన లారీ డ్రైవర్

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో ఓ లారీ డ్రైవర్ తప్ప తాగి మత్తులో ఓ ఇంటి గోడను ఢీకొట్టిన సంఘటన ఆదివారం జరిగింది. డ్రైవర్ వేగంగా వచ్చి ఎక్కిరాల వెంకటేశ్వర్లు ఇంటి గోడను ఢీకొట్టడంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రామ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు

కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



కల్లూరులోని శాశ్వత గ్రామ కార్యదర్శులకు ఐకెపి, ఏపిఎం, సీసీలకు, మండల పంచాయితీ సిబ్బందికి, గ్రామపంచాయితీలు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. గత నాలుగు రోజులుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెచేస్తుండటంతో గ్రామ పరిపాలన కుంటు పడకుండా ఉండేందుకు ఐకెపి ఏపిఎం వెంకట రామారావు, సీసీలు, ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ శర్మ, యుడిసి మధుకర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ ఎల్‌డిసి సామేలు, పేరువంచ హైస్కూల్ సాగర్, శాశ్వత కార్యదర్శులు శ్రీనివాసరావు, కృష్ణారావు, నాగశేషారెడ్డి, సునీత తదితరులకు గ్రామ పరిపాలనకు సహకరించేందుకు తాత్కాలికంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదేశాలు జారిచేసినట్లు ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. సోమవారం నుండి విధుల్లో చేరి గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కొరకు ప్రజలకు పంచాయతీ కార్యాలయాలలో అందుబాటులో ఉంటారని ఎంపిడిఓ తెలిపారు.

## మాజీ మంత్రి సంభాని పరామర్శ

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర మురళీకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన పార్ధీవదేహాన్ని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సందర్శించి, పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, ఎర్రి కృష్ణారావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, రాఘవ, కాపా మహేష్ తదితరులున్నారు.




## రైతు గోస పట్టించుకునే నాధుడు ఎవరు..?




పెనుబల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

రైతు గోస పట్టించుకునే నాధుడు ఎవరని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రశ్నించారు. మండల కేంద్రమైన పెనుబల్లిలో ఆదివారం నిర్వహించిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నామమాత్రంగానే ప్రారంభయ్యాయన్నారు. ధాన్యం ఎండబెట్టిన రైతులు ఇటు వాతావరణం సహకరించకపోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మి రైతుల సొంత ఖర్చుతో మిల్లర్లకు తోలడం జరుగుతుందన్నారు. వడ్లు కాటాలైన తరువాత రైస్ మిల్లుల దగ్గర రెండు మూడు రోజులకు కూడా దిగుమతి కాక నానా ఇబ్బందిపడుతున్నారని, ఇకనైనా రైతు గోస చూసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కోతలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, మధ్య దళారీలు బాగుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి కొప్పుల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు కండ సత్యం, మిట్టపల్లి నాగమణి, రాజనేని మంగమ్మ, చింతల చిలక పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు సిఐటియూ మద్దతు



పెనుబల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గత మూడు రోజుల నుండి పెనుబల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సిఐటియు పెనుబల్లి మండల కమిటి పూర్తిగా మద్దతు ప్రకటిస్తుందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు అన్నారు. ఆదివారం ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన అనంతరం మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరావు సిపిఎం మండల నాయకులు రాజనేని మంగమ్మ, కండే సత్యం, జూనియర్ కార్యదర్శుల యూనియన్ మండల అధ్యక్షులు చెన్నారావు, రాయల హరి, చక్రవర్తి, సౌజన్య, సుశ్మిత, వెంకటరామిరెడ్డి, చిమట నాగేశ్వరరావు, ఆదినారాయణ, ఇందిర, లక్ష్మణరావు తదితరులు సంఘీభావం తెలిపిన వారికి యూనియన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులు నిరంతర ప్రక్రియ



కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు నిరంతర ప్రక్రియ అని ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చేర్పులు మార్పులకు ప్రతినిధులు సహకరించాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి మండల పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా ఎప్పటికప్పుడు పరిశీలించి లోటు పాట్లు ఉంటే బీఎల్వోల ద్వారా సవరించుకోవాలని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని 289 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని ఓటర్లు రెండు లక్షల 25 వేల మంది ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఓటర్ల జాబితా సవరణలు చేర్పులు, మార్పులు, ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సవరణలపై దృష్టి సాధించాలని కోరారు.

## మన్‌కిబాత్ వీక్షించిన బిజెపి నాయకులు



చింతపల్లి,30ఏప్రిల్, (ప్రభావార్త):
మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బూత్‌నెంబర్ 34 అధ్యక్షులు మోర వెంకటరమణ అధ్యక్షతన మన్‌కిబాత్ కార్యక్రమానిన ఎలక్ట్రానిక్ స్క్రీన్ ఏర్పాటు చేసి వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరైమాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి మన్ కి బాత్ కార్యక్రమం వంద ఎపిసోడ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో బీద ప్రజలకు ఏవిదంగా కొనసాగుతున్నాయని తెలుసుకునే వేదికే ఈ మన్‌కిబాత్ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం 100 ఎపిసోడ్ల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, మండలప్రధాన కార్యదర్శి బొదునడ మహేష్ గౌడ్, వెన్నం శేఖర్, కుందేళ్ల చెన్నయ్, బూత్ అధ్యక్షులు రాపర్తి సతీష్, జక్కుల రమేష్, సోమరాజు ప్రదీప్‌కుమార్, కంచుకట్ల వినోద్, తదితర బూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కబేళాలకు తరలిస్తున్న పశువుల పట్టివేత



చింతపల్లి,30ఏప్రిల్, (ప్రభావార్త):
అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న గోవుల 2వాహనాలను చింతపల్లి మండలం బజరంగ్‌దళ్,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం కొండమల్లేపల్లి సంతనుండి హైద్రాబాద్‌కు అశోక్ లేలాండ్ వాహనాలలో 8ఆవులు, 6కోడెదూడలను ఒకదానిపై ఒకటివేసి హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా పట్టుకుని పోలీసులకు అప్పగించినట్టు బజరంగ్ ధళ్ నాయకులు సోమరాజ్ ప్రదీప్‌కుమార్, గజ్జ అభినవ్ గౌడ్, కంచుకట్ల వినోద్, శివ శ్రీనాధ్‌లు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు వాహనాన్ని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ కుకడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, మోర వెంకటరమణ,గొడుగు శ్రీను, బొడ్డు మహేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పిల్లి వెంకన్న, ఉప్పల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 (ప్రభాతవార్త
పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందని, ఈ హక్కులపై అవగాహన కలిగి ఉన్నపుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వ్యవస్థ లేకుండా ప్రజలందరు సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ఆర్‌పి సావిత్రి, సైదులు, కుమారస్వామి, లక్ష్మయ్య, చంద్రయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి: కృష్ణ



పెన్‌పహాడ్, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త):
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నేటి నుండి 7 వరకు వాడవాడలా మేడేని ఘనంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం దోసపహాడ్ గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మేడే ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. 1886వ సంవత్సరంలో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకంగా 8 గంటల పని దినాలు కావాలని నేడు అమెరికాలో చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా సమ్మె చేసి రక్తం చిందించి కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రాణా త్యాగం చేసి 8 గంటల పని విధానాన్ని సాదించుకోవడం జరిగిందన్నారు. పార్టీకి సంబంధం ఉన్న అన్ని గ్రామాల్లో, ఆవాసాలలో మేడే సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. మేడే ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని, గ్రామాల్లో పార్టీ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించి కార్మికులను, పార్టీ కార్యకర్తలను మేడేకి సిద్దం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుంజా వెంకటేశ్వర్లు, కొండేటి రాములు, బోగరాజు సోమయ్య, కొండేటి అంజయ్య, చెన్ను రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి




పెన్‌పహాడ్, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త):
కార్మికుల దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని ఐఫ్టీయు జిల్లా అధ్యక్షులు కామేల్ల నవీన్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండాలో ఊకెపి హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 137 మేడేను వాడవాడల నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీలు, గుగులోతు బాబు, సైదా, రవీందర్, నాగు, హేమ్లా పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి సమాధిదినోత్సవం



చింతపల్లి,30ఏప్రిల్, (ప్రభావార్త):
చింతపల్లి మండల పరిధిలో కుర్మేడు గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సమాధిదినోత్సవం పూజా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.కార్యక్రమంలో కుర్మేడు గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గుడి వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టిన గుర్రం జగన్నాథం వారి టీంను సన్మానించి అభినందించారు. వారి వెంట చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అండేకార్‌అశోక్, అండేకార్ వెంకటేష్ , కుర్మేడ్ గ్రామ మాజి సర్పంచ్ నాదిరి రమేష్, చింతపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్‌పాషా, రంగాచారి,మల్లాచారి, కృష్ణమాచారి, భజన బృందం,ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాలేరు




## శ్రీవీరన్నస్వామికి ప్రత్యేక పూజలు చేసిన వైఎస్ షర్మిల

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):



మూటాపురం గ్రామం వద్ద గల శ్రీవీరన్నస్వామిని ఆదివారం వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీవీరన్నస్వామి జాతర వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. శ్రీవీరన్నస్వామి చిత్రపటంను దేవాలయం నిర్వాహకులు ఆమెకు బహుకరించారు. ప్రజలు అందరికి ఆమె నమస్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవీరన్నస్వామి దేవాలయం నిర్వాహకులు చావా కోటయ్య, రావెళ్ళ కృష్ణారావు, ఇంటూరి అశోక్, ప్రసాదు, వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, వైఎస్సార్‌టిపి మండల కమిటీ అధ్యక్షుడు రూప్లానాయక్, మండల నాయకులు బోయిన ఉపేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు కార్యదర్శుల నిరవధిక సమ్మె



నేలకొండపల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు ఆదివారం నాటికి మూడవ రోజుకు చేరాయి. జేపిఎస్‌లను క్రమబద్ధీక రించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లేకార్డులు ప్రదర్శించారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె దీక్షలను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు భైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, ఎస్‌కే.ఇబ్రహీం,వి.గోపిక,జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పలుశుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతపల్లి,30ఏప్రిల్, (ప్రభావార్త):



చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగోని మహేందర్‌గౌడ్ వివాహం వేడుకలకు ఆయన హాజరయ్యారు. అదేవిదంగా మండలంలోని కిష్టారాయినపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి లావణ్య దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి వత్రం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి మండల జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి,చింతపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు నూకల భూషణ్, బిఆర్ఎస్ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, బాలగోని శ్రీను, ఎటెల్లి జంగయ్య, మోర శ్రీశైలం, ఎటెల్లి శివ,బిఆర్ఎస్ నాయకులు రమావత్ మాత్యానాయక్, అంగోతు రవినాయక్, డాక్టర్ మల్లయ్య,దాసరి వెంకటయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని 5వ అంతస్తులోని తన ఛాంబర్‌లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన సీట్‌లో ఆశీనులయ్యారు. ఆయన కుటుంబసభ్యులు సీపీఐ సీనియర్ నాయకులు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు, తల్లి విజయలక్ష్మి, తనయుడు డా.నయన్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులకు వేద మంత్రోచ్ఛరణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై రాజధాని నడిబోడ్డున మరో అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించుకుంటున్న మధుర క్షణంలో తాను భాగస్వామ్యం కావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకను, పరిపాలన సౌధాన్ని ఠీవిగా, రాజసం ఉట్టిపడేలా నిర్మించారని మంత్రి పువ్వాడ అభివర్ణించారు. ఈ శుభ సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలకు, రవాణా, ఆర్టీసీ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రాములునాయక్, హరిప్రియ నాయక్, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, ఆర్టీసీ ఎం.డీ. సజ్జనార్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్పీచైర్మన్ కమల్‌రాజ్, కొత్తగూడెం, ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌లు కాపు సీతామాలక్ష్మి, డీ.వీ.వివిధ మున్సిపల్ సంస్థల చైర్మన్‌లు, అధికారులు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గిరిజన గురుకులం బాలికలకు ఆల్ ఇండియా స్థాయి ర్యాంకులు

**భద్రాచలం ప్రభాతవార్త:**



జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు ఆల్ ఇండియా స్థాయి ర్యాంకులు కైవసం చేసుకొని భళ అనిపించారు. భూక్య హేమలత 84.52 పర్సంటేజ్ మార్కులతో ఆల్ ఇండియా కమ్యూనిటి ర్యాంక్ 2,999 సాధించటం గమనార్హం. గంగావత్ శైషల్య 81.48 మార్కుల పర్సంటేజ్‌తో 3,037 ఆల్ ఇండియా ర్యాంకు పొందింది. లకావత్ ధరణి 81.35%తో 3095 ఆల్ ఇండియా ర్యాంక్, బానోత్ నవ్య 77.59%తో 4,213 ఆల్ ఇండియా ర్యాంక్, బానోత్ కావ్య 77.05%తో 4,311 ఆల్ ఇండియా ర్యాంక్, బానోతు రీమ 74.78 మార్కుల పర్సంటేజ్‌తో 4,311 ఆల్ ఇండియా ర్యాంక్, సున్నం ఐశ్వర్య 71.78%తో 6,167 ఆల్ ఇండియా ర్యాంక్, జరా భవ్యశ్రీ 70.55%తో 6,604ఆల్ ఇండియా ర్యాంక్, కొరసా లక్ష్మి 70.10%తో 6,768 ఆల్ ఇండియా ర్యాంక్ కైవసం చేసుకున్నట్లు భద్రాచలం గిరిజన గురుకులం బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు తెలిపారు. పదిమందికి ఎన్ఐటి సీట్లు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. దేశంలోనే టాప్ 10 కాలేజీలో సీటు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మొత్తం 35 మంది తమ కళాశాల నుంచి కోచింగ్ తీసుకున్న గిరిజన విద్యార్థినీలు ఈ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో 26 మంది క్వాలిఫై అయినట్లు పేర్కొన్నారు. భద్రాచలం ఐడీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సహాయ సహకారాలు, భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఇన్చార్జ్ ఆర్సీఓ డేవిడ్‌రాజ్ నిరంతరం పర్యవేక్షణ, కళాశాల అధ్యాపకుల సమర్థవంతమైన చక్కని బోధన ఈ పరీక్షా ఫలితాలకు దోహదపడ్డాయని ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఓఎస్‌డి ఆపరేషన్స్ రంగారెడ్డి హైదరాబాద్ నుంచి కూడా ఎప్పటికప్పుడు ప్రత్యేక సలహాలు, సూచనలు అందజేశారని, వారి ప్రత్యేక తర్ఫీదు కూడా పిల్లలకి ఎంతగానో సహకరించిందని పేర్కొన్నారు.

# మంత్రి పువ్వాడను కలిసిన ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30ః**

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అక్కడ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను నూతన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నూతన సచివాలయాన్ని నిర్మించడంతో పాటు దేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్ర సచివాలయానికి భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పాల్గొన్నారు.






# మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగి ంది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగ ళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



